జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | బుధవారం 25 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 34 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు

- దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- మావోయిస్టు నేతలు అజ్ఞాతం వీడటంతో ముగిసిన దండకారణ్య పోరు



**హైదరాబాద్**

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేత దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిలు ఉన్నారు. లొంగిపోయిన నలుగురు మావోయిస్టులకు డీజీపీ రివార్డు చెక్కులను అందించారు. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సెక్రటరీగా ఉన్నారు. తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వ్యక్తి. కోరుట్లలో ప్రాథమిక విద్య, - మిగతా 3లో




## రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

- యుద్ధ నిర్ణయం రాజకీయమే కానీ సైనికులది కాదని వ్యాఖ్య
- ఇండో, యూఎస్ ట్రేడ్ ఒప్పందం రైతులకు వ్యతిరేకమని ఆరోపణ
- పార్లమెంట్‌ను పక్కన పెట్టి ట్రంప్‌తో మోదీ డీల్ చేశారంటూ విమర్శ
- లోక్‌సభలో మాట్లాడనివ్వలేదని ఆవేదన

# కల్తీ నెయ్యి మహాపాపం

- వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో చేశారు: సీఎం చంద్రబాబు
- తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో లఘు చర్చ
- 'మహాపాపం' పేరిట గత ప్రభుత్వం లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన సీఎం చంద్రబాబు



**అమరావతి**

వైఎస్సార్సీపీ హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని అన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ 'మహాపాపం' పేరిట గత ప్రభుత్వం లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వైఎస్సార్సీపీ నేతలు ఒక లడ్డూ విషయంలోనే కాదు అనేక విషయాల్లో తప్పు చేశారని కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. 2019–24 మధ్యకాలంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో చేశారని సీఎం అన్నారు. 59.71 లక్షల కేజీల కల్తీ నెయ్యి వినియోగించారని ఇంక రూ.234.51 కోట్ల నిధుల అక్రమాలు జరిగాయని వివరించారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ల్యాబ్‌లకు కన్నుకప్పి టెండర్లు దక్కించుకున్నారని వెల్లడించారు. - మిగతా 3లో



## చైనా జే-20కి చెక్...

- రష్యా మోడ్రన్ స్టెల్త్ విమానాల వైపు భారత్ చూపు!
- ఐదో తరం స్టెల్త్ విమానాల కోసం భారత్ ప్రయత్నాలు!
- రష్యా సుఖోయ్ సూ-57 ఫైటర్ జెట్లపై భారత వాయుసేన ఆసక్తి
- ఆపరేషన్ సిందూర్ తర్వాత స్టెల్త్ టెక్నాలజీ ప్రాముఖ్యత గుర్తింపు
- చైనా జే-20కి పోటీగా వాయుసేనను ఆధునీకరించే ప్రణాళిక
- స్వదేశీ ఏఎంసీఏ ప్రాజెక్ట్ ఆలస్యం కావడంతో మధ్యంతర పరిష్కారంగా పరిశీలన
- దాదాపు 40 విమానాల కొనుగోలుకు చర్చలు!



## కేరళమ్‌గా కేరళ రాష్ట్రం పేరు

- కేరళ పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం
- కేరళ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

- ఏపీ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం
- ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ శాఖ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- ధృవీకరణ పత్రాలున్న దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి గ్రీన్ సిగ్నల్
- విశాఖలో రూ. 2,387 కోట్లతో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా పలు పర్యాటక, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు పచ్చజెండా



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణల రంగాలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో 'సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్' పేరిట కొత్త శాఖను ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పాలనా సౌలభ్యం పెంచి, అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 55 అజెండా అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో ముఖ్యంగా, ధృవీకరణ పత్రాలు కలిగిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపే క్రమంలో విశాఖపట్నంలో రూ. 2,387 కోట్లతో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అదేవిధంగా, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, చీరాల, తిరుపతి, సత్యసాయి జిల్లాల్లో పర్యాటక ప్రాజెక్టులతో పాటు సౌర, పవన, హైబ్రిడ్ ఇంధన ప్రాజెక్టులకు కూడా మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పెట్టుబడుల - మిగతా 3లో



## ఏటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తాం

- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సమస్యల పరిష్కారంపై శాసన మండలిలో ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన మంత్రి లోకేశ్
- కూటమి అధికారంలోకి వచ్చాక పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని వెల్లడి

**అమరావతి**

జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి అధ్యాపకుల నియామకాలను యుద్ధ ప్రాతిపదికన చేపడతామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు రంగానికి ధీటుగా ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలు తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ మేరకు పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సమస్యల పరిష్కారంపై శాసన మండలిలో ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల డేటా నమోదు చేయలేదన్న లోకేశ్ - మిగతా 3లో



## అమెరికా అతిపెద్ద యుద్ధనౌకలో వింత కష్టాలు

- ఇరాన్‌తో ఉద్రిక్తతల నడుమ టాయిలెట్లతో తిప్పలు!
- అమెరికా యుద్ధనౌక జెరాల్డ్ ఫోర్డ్‌లో సమస్యలు
- నౌకలోని టాయిలెట్లు, మురుగునీటి వ్యవస్థ తరచూ విఫలం



## జయలలిత జయంతికి గుడ్‌న్యూస్


- కొత్త పార్టీపై శశికళ పరోక్ష సంకేతాలు
- తమిళనాడు మాజీ సీఎం జయలలిత 78వ జయంతి వేడుకలు
- తన స్నేహితురాలు జయలలితకు నివాళులర్పించిన శశికళ
- ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు

# రాజకీయాలకు అతీతంగా లోకేశ్



**విజయవాడ :** ప్రస్తుత రాజకీయాల్లో పార్టీల మధ్య వైరం, విమర్శలు సర్వసాధారణం. కానీ, ప్రజాప్రతినిధి అంటే కేవలం తన పార్టీ వారికి మాత్రమే కాదని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచేవాడే నిజమైన నాయకుడని మంత్రి నారా లోకేష్ మరోసారి నిరూపించారు. రాజకీయ రంగులు చూడకుండా, మానవత్వమే పరమావధిగా ఆయన స్పందించిన తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వీరాభిమాని, సోషల్ మీడియాలో ఆ పార్టీ తరపున చురుగ్గా ఉండే భాస్కర్ అనే యువకుడి తండ్రి ఇటీవల ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తండ్రిని కాపాడుకోవడానికి భాస్కర్ తన వద్ద ఉన్న శక్తినంతా ధారపోశాడు. అయితే, వైద్య ఖర్చులు భారమవ్వడంతో ఆందోళన చెందిన అతను, నిస్సహాయ స్థితిలో తన పార్టీ అధినేత వైఎస్ జగన్‌తో పాటు మంత్రి నారా లోకేష్‌ను కూడా ట్యాగ్ చేస్తూ ఎక్స్ వేదికగా సాయం కోరాడు. భాస్కర్ ట్వీట్ చూసిన వెంటనే మంత్రి లోకేష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. అతను తనను గతంలో ఎంతగా విమర్శించాడు లేదా ఏ పార్టీకి చెందినవాడు అనే విషయాలను పక్కన పెట్టి, ఒక సాటి మనిషి ప్రాణం కాపాడటమే ముఖ్యం అని భావించారు. “మీ నాన్నగారికి జరిగిన ప్రమాదం గురించి విని బాధపడ్డాను భాస్కర్. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మా టీమ్ మిమ్మల్ని సంప్రదించి అవసరమైన సహాయం అందిస్తుంది” అంటూ భరోసా ఇచ్చారు. చెప్పినట్లుగానే లోకేష్ తన వ్యక్తిగత బృందాన్ని రంగంలోకి దింపారు. వెంటనే బాధితుడి కుటుంబాన్ని సంప్రదించి, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. ఒక వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు, టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి స్థాయి వ్యక్తి స్వయంగా ఫోన్ చేయించి సాయం చేయడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ ఘటన నారా లోకేష్‌లోని పరిణతి చెందిన నాయకత్వ లక్షణాలను తెలియజేస్తోంది. ఎన్నికల సమయంలో విమర్శలు ఉండవచ్చు, కానీ కష్టం వచ్చినప్పుడు మాత్రం అందరూ ఒక్కటే అనే సంకేతాన్ని ఆయన ఇచ్చారు. ప్రభుత్వం అనేది అందరిది అని, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉండటమే తమ ప్రాధాన్యత అని ఆయన నిరూపించారు. సోషల్ మీడియాలో దూషణలు చేసుకునే కార్యకర్తలకు, నాయకులు ఒకరికొకరు ఎలా గౌరవించుకుంటారో, ఎలా సాయం చేసుకుంటారో ఈ ఘటన ఒక కనువిప్పులా నిలిచింది. లోకేష్ చేసిన సహాయానికి భాస్కర్ చలించిపోయాడు. “థ్యాంక్యూ నారా లోకేష్ అన్నగారు.. పార్టీ చూడకుండా మా నాన్న గారి పరిస్థితిని చూసి ఒక అన్నలా సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు” అంటూ తిరిగి ట్వీట్ చేశాడు. ఆపద సమయంలో పార్టీ జెండాలు కాదు, మనిషికి మనిషి తోడవ్వడమే ముఖ్యమని అతను కూడా గ్రహించాడు. నారా లోకేష్ చేసిన ఈ చిన్న సాయం ఒక కుటుంబానికి కొండంత అండగా నిలిచింది. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ఇలాంటి మానవీయ విలువలే నాయకుడిని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడతాయి. రాజకీయాల కంటే మానవత్వం గొప్పదని చాటిచెప్పిన లోకేష్ స్పందన నిజంగా అభినందనీయం. ఈ తరహా రాజకీయ సంస్కృతి రాష్ట్రంలో ఆరోగ్యకరమైన వాతావరణానికి నాంది పలుకుతుందని ఆశించవచ్చు=

# ఆ నాలుగు సీట్ల కోసం 40 మంది పోటీ



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి రాజ్యసభ వైపు మళ్లింది. వచ్చే జూన్ నెలలో ఖాళీ కాబోతున్న నాలుగు స్థానాలు అటు ఢిల్లీలోనూ, ఇటు అమరావతిలోనూ వేడి పుట్టిస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీలో కూటమికి ఉన్న తిరుగులేని బలంతో ఈ నాలుగు స్థానాలు ఏకగ్రీవం కావడం ఖాయం. అయితే, ఆ సీట్లు ఎవరికి దక్కుతాయి? అధినేతల మనసులో ఉన్న ఆ అదృష్టవంతులు ఎవరు? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. కూటమిలోని మూడు పార్టీల మధ్య ఇప్పటికే ఒక అవగాహన కుదిరినట్లు తెలుస్తోంది. మొత్తం 4 స్థానాల్లో టీడీపీ 2, జనసేన 1, బీజేపీ 1 చొప్పున పంచుకోబోతున్నాయి. వైఎస్సార్సీపీకి చెందిన అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీ సీట్లు ఖాళీ అవుతుండడంతో ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కసరత్తు వేగవంతమైంది. టీడీపీకి దక్కే రెండు స్థానాల్లో ఒకటి ప్రస్తుత సభ్యుడు సానా సతీష్ కు దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. ఇక మిగిలిన ఒక్క సీటు కోసం అమరావతిలో భారీ ఎత్తున లాబీయింగ్ జరుగుతోంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే వర్ల రామయ్య ఈ రేసులో ముందున్నారు. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న టీడీ జనార్ధన్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వీళ్లు కాకుండా పలువురు యువకులు కూడా రాజ్యసభ సీటు ఆశిస్తున్నారు. 2024 ఎన్నికల్లో సోషల్ మీడియా బాధ్యతలు చూసి, పార్టీ గెలుపుకు దోహదపడిన చింతకాయల విజయ్ కూడా సీటు ఆశిస్తున్నారు. ఇక లోకేశ్ స్నేహితుడు కిలారి రాజేష్ పేరు కూడా వినిపిస్తోంది. మరోవైపు పార్టీ అంతర్గత వ్యవహారాల్లో కీలకంగా ఉండే సురేశ్ కోనేరు పేరు కూడా అమరావతిలో వినిపిస్తోంది. అంతేకాక భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ కూడా సీటు ఆశిస్తున్నారు. ఇక జనసేన కోటాలో ఒక సీటు ఉండటంతో ఆశావహుల జాబితా చాంతడంత ఉంది. ఇటు పవన్, అటు చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరు దాదాపు ఖాయమైందనే ప్రచారం చాలారోజులుగా వినిపిస్తోంది. అయితే ఇప్పుడు పవన్ కల్యాణ్ ఆలోచన మారినట్లు సమాచారం. సినిమా ఇండస్ట్రీ నుంచి ఓ ప్రముఖుడిని రాజ్యసభకు పంపించే ఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు సమాచారం. ఒకవేళ అది జరగకపోతే? పార్టీ గళాన్ని వినిపిస్తున్న వేములపాటి అజయ్ కుమార్ లేదా పార్టీ కోసం త్యాగాలు చేసిన ఇతర సీనియర్ నేతల పేర్లు కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఇక బీజేపీ తన సీటును సామాజిక సమీకరణాలకు వేదికగా మార్చుకోబోతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ విషయంలో అండగా నిలిచిన మందకృష్ణ మాదిగ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే అగ్రనాయకత్వం ఆయనతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. మందకృష్ణకు టీడీపీ, జనసేన కూడా సంపూర్ణ మద్దతు తెలిపినట్లు సమాచారం. జూన్ లో పదవీకాలం ముగుస్తున్నప్పటికీ, ముందస్తుగానే అభ్యర్థులను ఖరారు చేసి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని కూటమి భావిస్తోంది. ఫిబ్రవరి ఆఖరులో లేదా మార్చి మొదటి వారంలో ఈ పేర్లపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి ఈ నాలుగు సీట్ల కేటాయింపు కూటమిలోని అంతర్గత సమీకరణాలను, భవిష్యత్తు రాజకీయాలను ప్రతిబింబించబోతోంది.

# బుట్టా ఫ్యామిలీ దివాలా..!



**కర్నూలు :** ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ, వ్యాపార రంగంలోనూ అత్యంత సంపన్నురాలుగా పేరుగాంచిన మాజీ ఎంపీ బుట్టా రేణుక ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఆమె దంపతులు తీసుకున్న వందల కోట్ల రుణాలు బకాయిలుగా మారడంతో, వారు తాకట్టు పెట్టిన ఖరీదైన ఆస్తులను వేలం వేసేందుకు బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలు రంగం సిద్ధం చేశాయి. ముఖ్యంగా ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఈ వేలం ప్రక్రియను చేపట్టింది. బుట్టా రేణుక, ఆమె భర్త బి.ఎస్.నీలకంఠ 2018లో తమ వ్యాపార అవసరాల కోసం ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ నుండి సుమారు రూ. 310 కోట్ల రుణాన్ని తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ వంటి తమ సంస్థల నిర్వహణ కోసం ఈ నిధులను వినియోగించారు. 15 ఏళ్ల కాలపరిమితితో తీసుకున్న ఈ రుణానికి సంబంధించి ప్రారంభంలో కొన్ని వాయిదాలు చెల్లించినప్పటికీ, గత ఐదేళ్లుగా వారు చెల్లింపులను పూర్తిగా నిలిపివేసినట్లు సమాచారం. వడ్డీతో కలిపి ఈ బకాయిలు ప్రస్తుతం రూ. 340 కోట్ల నుండి రూ. 360 కోట్ల వరకు చేరాయివాయిదాలు చెల్లించకపోవడంతో బకాయిల వసూలు కోసం ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ హైదరాబాద్‌లోని అత్యంత విలువైన ప్రాంతాల్లో ఉన్న పలు ఆస్తులను వేలానికి పెట్టింది. హైదరాబాద్ కేపీహెచ్‌పీ కాలనీలో సర్వే నెంబర్ 1009లోని 3823 చదరపు గజాల స్థలాన్ని వేలం వేయడానికి ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ ఫైనాన్స్ బెంగళూరు బ్రాంచి అధికారిక ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం ఆ స్థలంలో మెరిడియన్ స్కూల్ కొనసాగుతుంది. అయితే, మార్చి 24న ఈ స్థలాన్ని ఎల్ఐసీ వేలం వేయబోతోంది. మెరిడియన్ స్కూల్ ఉన్న ఆస్తి కనీసం విలువ రూ. 65కోట్లుగా అధికారులు నిర్ణయించారు. బుట్టా రేణుక 2014 సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కర్నూలు ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బుట్టా రేణుక తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు. మళ్లీ 2019 ఎన్నికల సమయానికి తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నప్పటికీ.. ఆమెకు టికెట్ దక్కలేదు. వైసీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించారు. 2024 ఎన్నికల్లోనూ ఆమెకు ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశం రాలేదు. ఆ తరువాత ఆమె క్రియాశీల రాజకీయాల్లో పెద్దగా కనిపించడం లేదు. బంజారాహిల్స్‌లోని సుమారు 5,000 గజాల ఖరీదైన స్థలం వేలానికి వచ్చింది. దీని రిజర్వు ధర సుమారు రూ. 145 కోట్లుగా నిర్ణయించారు. మాదాపూర్‌లోని 7,205 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్రముఖ బుట్టా కన్వెన్షన్ సెంటర్ కూడా వేలం జాబితాలో ఉంది. గతంలో కూడా వీటిని వేలం వేయాలని ప్రయత్నించినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల లేదా వేలం దారుల నుండి స్పందన లేకపోవడం వల్ల ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. బుట్టా రేణుక కుటుంబం కేవలం రాజకీయాల్లోనే కాకుండా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో ఒకటిగా పేరుగాంచిన బుట్టా గ్రూప్ ను నిర్వహిస్తోంది. ఈ గ్రూపు పలు రంగాల్లో విస్తరించింది. విద్యారంగం, ఆటోమొబైల్ రంగం, హాస్పిటాలిటీ, రియల్ ఎస్టేట్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోన్నట్లు తెలుస్తోంది. ఇంకా పలు రంగాల్లో వీరికి పెద్దఎత్తున పెట్టుబడులు ఉన్నట్లు సమాచారం.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం...

-మొదటిపేజీ తరువాయి

ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) తీసుకున్న నిర్ణయాలను కూడా కేబినెట్ ధృవీకరించింది. కొల్లేరు అభయారణ్య సరిహద్దుల ఖరారుకు సంబంధించి కేంద్రానికి పంపాల్సిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. అలాగే, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను ఈ నెల 28న పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఆ రోజు అసెంబ్లీకి సెలవు ప్రకటించాలని కూడా తీర్మానించారు. సమావేశం సందర్భంగా రాజమండ్రిలో కల్తీ పాల ఘటన, శ్రీకాకుళంలో డయేరియా కేసులు ప్రబలడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరో ఆసక్తికర అంశంగా, అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, మంత్రుల ప్రసంగాలను కృత్రిమ మేధ (ఏఐ) సహాయంతో విశ్లేషిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిపై చర్చకు మంత్రులు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని కూడా సూచించారు. తాజా నిర్ణయాలతో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి

## కల్తీ నెయ్యి మహాపాపం

-మొదటిపేజీ తరువాయి

23.01.2026న సీబీఐ ఛార్జిషీట్ వేసిందని తెలిపారు. ఇంక కల్తీ నెయ్యి తయారీకి చాలా రసాయనాలు వాడారని అన్నారు. మోనో గ్లిసరైడ్స్, లాక్టిక్ యాసిడ్ యానిమల్ వెజిటబుల్ ఫ్యాట్ నుంచి వస్తుందని, రంగు కోసం బీటా కెరాటిన్, వాసన కోసం ఎపిటిక్ యాసిడ్ ఈస్టర్, నెయ్యిలా కనిపించడానికి సింథటిక్ ఫ్లేవర్, నురుగు రావడానికి లబ్సా యాసిడ్ డిజర్టెంట్‌లో వాడతారని సీఎం వివరించారు. రాజకీయ వివాదం ఉండకూడదని సిట్ ఏర్పాటు: రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించిందని అలానే తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించిందని వెల్లడించారు. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించామని అన్నారు. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారని ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలిందని చెప్పారు. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారని వెల్లడించారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని తాను సొంతంగా ఏమీ చెప్పలేదు ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పానని ఆ భగవంతుడే నాతో చెప్పించాడని సీఎం చంద్రబాబు అన్నారు. వారికి అనుగుణంగా నిబంధనలన్నీ సడలించారని రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధన తొలగించారని సీఎం చంద్రబాబు అన్నారు. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారని అలానే రోజుకు 12 టన్నులుగా ఉండాల్సిన వెన్న తయారీ 8 టన్నులకు తగ్గించారని తెలిపారు. డెయిరీల వార్షిక టర్నోవర్ రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు పరిమితం చేశారని వెల్లడించారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్లకు పూర్తిగా మినహాయింపు ఇచ్చి ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారని మండిపడ్డారు. వారికి తెలియకుండా జరుగుతాయా: పోమిల్ జైన్, విపిన్ జైన్, భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రధాన సూత్రధారులని సీఎం వివరించారు. నెయ్యి సరఫరా చేసిన షెల్ కంపెనీలు ఏఆర్ డెయిరీ ఫుడ్స్, శ్రీవైష్ణవి డెయిరీ, మాల్ గంగా మిల్క్ డెయిరీ అని భోలే బాబా డెయిరీకి షెల్ కంపెనీలు సహకరించాయని తెలిపారు. లంచం డబ్బుతో చిన్నప్పన్న దొరికిపోయారని ఈ కల్తీ నెయ్యి సరఫరాదారులకు చిన్నప్పన్న సహకారం అందించారని చెప్పారు. తప్పుడు రిటర్నులతో బురిడీ కొట్టించి ల్యాబ్ నివేదిక ఫోర్జరీ చేశారని వివరించారు. ఇన్ని జరిగితే టీటీడీ బోర్డు ఈవో, ఛైర్మన్‌కు తెలియకుండా జరుగుతాయా అని ప్రశ్నించారు. ప్రసాదం తీసుకున్న ప్రతి ఒక్కరూ నాణ్యత తగ్గిందని చెప్పారని సీఎం తెలిపారు.

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేసిన తిరుపతి 1978లో జగిత్యాల జైత్రయాత్రతో ఆకర్షితుడయ్యాడు. అనంతరం1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో చేరి 1984లో గణపతి సూచనలు చేయగా తిరుపతి, మల్లా రాజిరెడ్డి దండకారణ్యానికి వెళ్లారు.

**సెంట్రల్ మిలిటరీ కమిషన్**

మహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారని డీజీపీ పేర్కొన్నారు. తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడని 2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యి 2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన వివరించారు. మల్లోజుల వేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారని, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారని డీజీపీ వెల్లడించారు.

**రాజిరెడ్డిది మంథని శాస్త్రపల్లి గ్రామం**

మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారని ఆయన స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రపల్లి గ్రామమని తెలిపారు. మల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యమన్న డీజీపీ 1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారని అన్నారు. మల్లా రాజిరెడ్డి 1974లో ఆర్ఎస్‌యూలో చేరి కిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. 1980లో సీపీఐఎంఎల్ పీడబ్ల్యూ ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు.

## ఏటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక డ్యాష్ బోర్డు తయారు చేసి అందుబాటులోకి తెచ్చేందుకు 20 నెలలు పట్టిందని వెల్లడించారు. పాఠశాలలు, కళాశాలల వారీగా ఎంత మంది పిల్లలు చదువుతున్నారు, ఎంత మంది అధ్యాపకులు ఉన్నారో డేటా తయారు చేశామని దీని ప్రకారం అవసరమైన పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు. కళాశాలల్లో మిడ్ డే మీల్?ను ప్రారంభించి ల్యాబ్?లను ఆధునికీకరించామని, జూనియర్ కళాశాలల్లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. డీఎస్సీ నిర్వహించి ఖాళీ పోస్టులు భర్తీ: ప్రతి ఏటా రిటైర్మెంట్ ప్రకారం ఖాళీలు గుర్తించి ఎప్పటి కప్పుడు టీచర్ల నియామకాలు చేపడతామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది డీఎస్సీని నిర్వహించి ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదని కూటమి ప్రభుత్వం వచ్చాక 16,000 మంది ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల్లో అధ్యాపకుల కొరత, సమస్యలపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎమ్మెల్సీలు భూమిరెడ్డి, కావలి గ్రీష్మ, బీటీ.నాయుడు ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఎస్సీఈఆర్టీని కూటమి ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్న మంత్రి పాఠశాలల్లో కరిక్యులమ్?ను మార్చి బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల్లో ఇన్ ఫ్రా, డైట్?ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పిల్లల సత్ప్రవర్తన పెంచేందుకు చాగంటి కోటేశ్వరరావు ద్వారా ప్రవచనాలు అందిస్తున్నామని, ఏఐ సాంకేతికతను వినియోగించి విద్యార్థుల మెంటల్ హెల్త్ మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ వివరించారు. లోకేశ్ పనితీరుపై హైకోర్టు ప్రశంస: మంత్రి నారా లోకేశ్ పని తీరును హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల్లో ఉపాధ్యాయుల జీతాలు పెంచి పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని మంత్రి ప్రకటన చేశారని వ్యాఖ్యానించింది. సమస్యలపై మంత్రి లోకేశ్ తక్షణమే స్పందించి పరిష్కరిస్తున్నారని తెలిపింది. వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి లోకేశ్ వెంటనే స్పందించారని కితాబిచ్చింది. మంత్రి ఆస్థాయిలో పనిచేస్తుంటే, అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారని హైకోర్టు మండిపడింది.

# మండుతున్న ఎండలు.





**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి. పిబ్రవరి =24( యస్.భాస్కర్ రిపోర్టర్)** :గత కొద్ది రోజులుగా భానుడు భగభగా మంట్టు నిప్పులు చెరుగుతున్నాడు గత ఏడాది కంటే ఈ ఏడాది పిబ్రవరి మొదటి వారంనుండే ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి చేరుతుంనంట్లు తెలస్తుంది యవ్వసాయం పనుల నిమితము ఇతర పనుల నిమితంగాని బయటకి వెళ్లాలంటె ప్రజలు భయ భ్రాతులకు గురవు తున్నారు కోవెలకుంట్ల మండలంలో ప్రదాన కూడళ్ల వద్ద చలువ పంద్దింల్లు ఏర్పాటు చేయండ్డి మహాప్రభో అంట్టు అయగ్రామాలకు చెందిన ప్రజలు అధ్ధికారులను కోరుతున్నారు ముఖ్యంగా కోవెలకుంట్ల మండలంలో ప్రజలు వ్యపపారనిమితం అధికారుల నిమితం ముఖ్యంగా వృద్దులు గర్బనీ స్తీలు వికలాంగులు ఆరోగ్య రిత్య వైధవ్యం కోసం వస్తా ఉంట్టారు అందు వలన ప్రధాన కూడళ్ల వద్ద చలి వేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలు వడదేబ్బ బారీన పడకుండ కాపాడాలని అధికారులను మండలంలోని ప్రజలు వేడుకొను చున్నారు

## కామ్రేడ్ జి.వి కొండారెడ్డి వర్ధంతి



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి. పిబ్రవరి =24 (యస్.భాస్కర్ రిపోర్టర్ ):** కామ్రేడ్ +ఎ కొండారెడ్డి గారి వర్ధంతి ని కోయిలకుంట్ల గాంధీ సెంటర్ లో ఉన్న కామ్రేడ్ +ఎ కొండా రెడ్డి మెమోరియల్ గ్రంథా లయంలో ముందుగాఅయన చిత్ర పటానికి పూలమాల వేసి కోయిలకుంట్ల తాలూకా యువ సమాక్య ఆధ్వర్యంలోఘనంగా నివాళ్లు అర్పించారు అనంతరం దాట్ల సుబ్బారెడ్డి,,రాంపుల్లయ్య నజీర్ గార్లు ఆయన జ్ఞపకాలను గుర్తు చేశారు కలిసి ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉద్యోస్త్రఉ శేఖర్ కుమార్,, నారాయణ,, సంతపేట మస్తాన్,, గుద్దేటి వెంకట సుబ్బా రెడ్డీ,, షేక్ జాఫర్,, గ్రంథా లయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు

## వదువరులను ఆశీర్వదించిన చల్లా





**కోవెలకుంట్ల (బనగానపల్లె )(ప్రజా జ్యోతి పిబ్రవరి )24(యస్.భాస్కర్ రిపోర్టర్ ) :**బనగా నపల్లె నియోజకవర్గ అవుకు గ్రామానికి చెందిన శ్రీ గణాచారి వెంకట సుబ్రమణ్యం గారి ఆహ్వానం మేరకు ఈ రోజు (24-2-2026) ఆయన కుమార్తె రాజేశ్వరి - రెడ్డి వెంకట ప్రదీప్ గార్ల వివాహ ముహూర్తం సందర్బంగా బనగానపల్లె పట్టణం మంగళవారంపేటలోని చిన్న అమ్మవారిశాల లో కలిసి కాబోయే వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గౌ. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి గారు, అవుకు గ్రామ మాజీ ఉపసర్పంచ్ వైఎస్ఆర్సిపి నాయకులు గౌ. శ్రీ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి నాయకులు గౌ. శ్రీ పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వైసీపి కార్యకర్తలు. పాల్గోన్నారు

## మారేడుమిల్లి మండల అడవిలో పులి సంచారం తస్మాత్ జాగ్రత్త



**ఫిబ్రవరి 24: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** పాపికొండ అడవుల నుండి తప్పించుకున్న పెద్దపులి ప్రస్తుతం రంపచోడవరం మండలం పెదపాడు అడవులలో ఉంది అని ఫారెస్ట్ అధికారులు ద్వారా విషయం తెలిసింది. కొత్తపాకలు మరియు చిలకమామిడి ,బూసిగూడెం , దెందులూరు,గొందివీధి,గురమామిడి, ఐజ కోట ,ఫీజుల్లంక ,గ్రామాల ప్రజలకు అడవులకు ఒంటరిగా వెళ్లవద్దని ..ఒంటరిగా ప్రయాణాలు చేయవద్దని ముఖ్యంగా పిల్లల్ని జాగర్త గా చూసుకోవాలని ఫారెస్ట్ అధికారులు పెద్దపులి నీ పట్టుకొనే వరకు జాగర్త గా ఉండాలని ,అలాగే ఫారెస్ట్ అధికారులు కు సహకరించమని ...గ్రామాలలో ఉన్న ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి.



# అంగన్వాడీల పోరాటంతోనే హక్కుల సాధన

### ఎటపాకలో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

### ఐక్యంగా ఉంటేనే విజయం: ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ.పద్మ

### మార్చి 2న 'ఛలో విజయవాడ'ను జయప్రదం చేయండి: ఐ.వి

**ఎటపాక, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు మంగళవారం ఎటపాక సీడీపీఓ కార్యాలయం వద్ద ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ దీక్షా శిబిరాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి ఐ. పద్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తోట శ్రీనులు అంగన్వాడీలకు పూలమాలలు వేసి ప్రారంభించారు.





**పోరాట ఫలితాలు అందాలంటే ఐక్యత అవసరం: ఐ.పద్మ**

ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ. పద్మ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల స్థాయిలో అంగన్వాడీల నిరసనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్‌లో 42 రోజుల పాటు సాగిన చారిత్రాత్మక సమ్మెలో సాధించుకున్న విజయాలు ఆచరణ రూపంలోకి రావాలంటే పట్టుదలతో కూడిన పోరాటం తప్పదని స్పష్టం చేశారు. అంగన్వాడీలు ఐక్యంగా పోరాడి సాధించుకున్న ఫలితాలు వృధా కాకూడదని, ఈ న్యాయమైన పోరాటానికి ఐద్వా పోలవరం జిల్లా కమిటీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె ప్రకటించారు.

**మార్చి 2న 'ఛలో విజయవాడ'ను జయప్రదం చేయండి: ఐ.వి**

భారత కార్మిక సంఘాల కేంద్రం (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షులు ఐ.వి. మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్‌లో అంగన్వాడీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ మార్చి 2న నిర్వహించే 'ఛలో విజయవాడ' కార్యక్రమాన్ని అంగన్వాడీలంతా కదలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి. సూర్యకుమారి, జి. సుశీల తదితరులు పాల్గొన్నారు.

# డా.బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ ఆర్చి నిర్మాణానికి చర్యలు

**ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి )** ఎమ్మిగనూరు పట్టణం, కలుగొట్ల రోడ్, న్యూ యస్సీ కాలనీకి దళితుల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ పేరుతో (జీవో ఎమ్మెస్ . నంబర్:101/2017 , ఎంఏ ఉ యుడి డిపార్ట్మెంట్ మేరకు) గతంలో మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించిన మేరకు ముఖ ద్వారం (ఆర్చి) నిర్మాణం చేపట్టుటకు మున్సిపల్ అధికారులను ఆదేశించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 6న కలుగొట్ల గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎమ్మిగనూరు టిడిపి నాయకుడు కదిరికోట ఆదెన్న హెచ్చీఎం నందు విన్నవించడం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ వారు స్పందించి తగు చర్యలు నిమిత్తం ముఖ ద్వార నిర్మాణానికి రూ. 5,50,000/- అంచనాలు వేసి కౌన్సిల్ ఆమోదం ద్వారా పనులు చేపడతామని హామీ ఇస్తూ కదిరికోట ఆదెన్న కు



మంగళవారం ఎండార్స్ మెంట్ ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఆ కాపీని టిడిపి నాయకుడికి అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాత హరిజనవాడ, న్యూ ఎస్సీ కాలనీ, ఎరుకల వీధి, పై మాలగేరి ప్రాంతాలకు మహనీయులు పేర్లను పెట్టేలా చర్యలు తీసుకున్నందుకు కమిషనర్ కు కదిరికోట ఆదెన్న కృతజ్ఞతలు తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ భవనం ఏర్పాటుకై చర్యలు, దళితులకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.2కోట్లు నిధులు మంజూరు చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మిగనూరు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి విన్నవించడంతో సంబంధిత కర్నూలు జిల్లా, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, డైరెక్టర్,అమరావతి కు నివేదిక పంపినట్లు కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న తెలిపారు. సీఎం చంద్రబాబుకు సమర్పించిన వినతులు పై పరిష్కార దిశగా సంబంధిత అధికారులు అడుగులు వేయడం పట్ల దళిత,గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వం గుడ్ న్యూస్.. ఒకరోజు ముందుగానే పెన్షన్లు

**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి( పిబ్రవరి =24 )(యస్.భాస్కర్ రిపోర్టర్ ):** అవ్వ తాతలకు ఒకరోజు ముందుగానే పిన్షన్లు విస్తున్నారు మార్చి 1న అందించే పెన్షన్ పై కీలక నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. మార్చి 1, 2026 బదులుగా ఫిబ్రవరి 28నే పింఛన్లు అందనున్నాయి. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ముందుగానే సమాచారం ఇచ్చింది. మార్చి1న ఆదివారం కావటంతో ఫిబ్రవరి 28 నే పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒకవేళ, ఏవైనా మిగిలిపోతే, ఆయా పింఛన్లను మార్చి 2న పంపిణీ చేయాలని సూచించింది. సీఎం చంద్రబాబు ఈ నెల 28న విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గంలో జరిగే పెన్షన్ల పంపిణీలో పాల్గొంటారు.

## ఈనెల 28వ తేదీన అనంతపురం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో జాబ్ మేళా




**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్)ఫిబ్రవరి 24 :** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చే ంజ్, సీడప్(SEEDAP) మరియు సఫయ్ కర్మచారి కమ్యూనిటీ సంయుక్తంగా ఫిబ్రవరి నెల 28/2/2026 తేదిన శనివారం అనంతపురం నగరంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్యా భివృద్ధి సంస్థ అధికారి పివి.ప్రతాప రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో joyalukas, CNR, vikas, hundai mobies, dr.Reddy foundation, superX, kims savera, Bluestar, Credit access grameen, cogent, LMS, Kia-India, Enter associates, Puskal agro, AU Small Finance Bank..వారు జాబ్ మేళాలో పాల్గొంటున్నారన్నారు. కనీస విద్యార్హత పదవ తరగతి, ఇంటర్, ×ు× మరియు డిగ్రీ ఫెయిల్/పాస్ అయిన 18 సం" నుండి 35 సం" మధ్య వయస్సు కలిగిన స్త్రీ మరియు పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సాహాయం అందజేసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** అనంతపురం పట్టణంలోని ఎంపీ క్యాంప్ కార్యాల యంలో మంగళవారం ఎల్లనూరు మండలం, తిమ్మంపల్లి గ్రామానికి చెందిన ఎం .లక్ష్మీదేవి అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యం చేయించుకుని చికిత్సకు అయినట ువంటి మెడికల్ ఖర్చులకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 50,462 రూపాయలను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎం.లక్ష్మీదేవికి సహాయం చేయడం జరిగిందని, త్వరగా చికిత్స చేయించుకోవాలని ఆరోగ్యం బాగా చూసుకోవాలని తెలియజేశారు. సీఎం సహాయం కింద ఆర్థిక సహాయం చేసినందుకు ఎంపీ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లబ్ధిదారురాలు ఎప్పటికీ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

## అసంపూర్తిగా ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

### -హౌసింగ్ పిడి చిరంజీవి -లబ్ధిదారులతో సమీక్ష సమావేశం



**హొళగుంద,ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి న్యూస్:** మండలంలో ప్రభుత్వం ద్వారా నిరుపేదలకు ఇచ్చిన పక్కా గృహాల నిర్మాణాన్ని లబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ పిడి చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్క గృహాలు కొన్ని పూర్తి దశలో, మరికొన్ని అసంపూర్తి దశలోనూ,ఇంకా కొన్ని అరకొరగా ఉన్నాయని వాటిని ప్రస్తుత సంవత్సరం మార్చి 26వ తేదీ లోగా లబ్ధిదారులంతా పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు వారు సూచించారు.అలాగే మరికొందరు లబ్దిదారులు థర్డ్ పార్టీ ద్వారా ఇంటి నిర్మాణాలు చేయించుకుంటున్నారనీ, వారు కూడా వారి థర్డ్ పార్టీలకు సెటిల్మెంట్ అమౌంట్ ఇచ్చి వాటిని పూర్తి చేసుకోవాలన్నారు.హౌసింగ్ ఏఈ రవివర్మను నిర్మాణాదశలో ఉన్న గృహాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గృహాల నిర్మాణాన్ని పూర్తి చేసుకునేట్లు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈ రవి వర్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ విజయ్ కుమార్,ఎంపీడీవో విజయ లలిత, ఏ ఈ రవి వర్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

### దాతల సేవలు మరువలేనివి అధ్యక్షుడు పసుపులేటి శ్యామ్

### అన్ని దానాల్లో అన్నదానం మిన్న రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్ మహమ్మద్



**రాయచోటి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి టౌన్ వాస్తవ్యులు ఊటుకూరు కిరణ్ కుమార్, లక్ష్మీ ప్రసన్న దంపతుల కుమారుడు నవనీత్ కుమార్ 5వ పుట్టినరోజు సందర్భంగా భవిత కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాతలు ఊటుకూరు కిరణ్ కుమార్, లక్ష్మీ ప్రసన్న దంపతులు మాట్లాడుతూ ఈరోజు మా కుమారుడు నవనీత్ కుమార్ 5వ పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో భవిత కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,దాత కుటుంబ సభ్యులు, భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీటీ పరిరక్షణకు 'పోస్టు కార్డు' ఉద్యమం

## (అనంతపురం జిల్లా స్టాఫర్ తిరుపతి సురేష్) -- 'సేవ్ ఆర్డీటీ' పేరుతో లక్షమందితో ప్రధానికి పోస్టుకార్డులు

## -- మార్చి 10న కుందుర్పిలో లాంఛనంగా ప్రారంభం

## -- ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలి

## -- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య డిమాండ్



ఆర్డీటీ సంస్థ పరిరక్షణ కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టనున్నట్లు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ప్రకటించారు. మార్చి 10వ తేదీన కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పిలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామని తెలియజేశారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఆర్డీటీ అనేది ఒక వరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల అభ్యున్నతి, విద్య, వైద్యం, క్రీడలు, మహిళా సాధికారతలో ఆర్డీటీ సేవలు అందించిందని తెలిపారు. కేంద్రం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయకపోవడంతో గతంలోనే పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆర్డీటీ సేవలు అందిస్తోందన్నారు. ప్రజా సంఘాలతో పాటు అనేక రాజకీయ పార్టీలు ఆర్డీటీకి అండగా నిలిచాయన్నారు. ప్రతి కార్యక్రమానికి వైఎస్ఆర్‌సీపీ మద్దతుగా నిలవడమే కాకుండా భాగస్వామ్యం కూడా అయ్యిందని గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం సమన్వయకర్త రంగయ్య నాయకత్వంలో బైక్ ర్యాలీ, పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వాలకు సమాంతరంగా ఆర్డీటీ సేవలు అందించిందని, అలాంటి సంస్థ మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి వచ్చిందన్నారు. ఓ వైపు ఉద్యమాలు జరుగుతుంటే మరోవైపు అధికార పార్టీ నేతలు మాత్రం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంతో మాట్లాడాం అని.. స్వయంగా కళ్యాణదుర్గంలో కనకదాస విగ్రహావిష్కరణకు వచ్చిన నారా లోకేష్ కూడా ఆర్డీటీ విషయంలో హామీ ఇచ్చారన్నారు. గతంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ కూడా ఆర్డీటీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారని తెలిపారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం ఎమ్మెల్యేలు కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లాం.. న్యాయం జరుగుతుందని చెబుతూ పత్రికల్లో వార్తలు రాయించుకోవడం మినహా ఒరిగిందేమీ లేదని చురకలంటించారు. ప్రస్తుతం ఆర్డీటీ సేవలు అందించలేక ఆస్తులు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇక్కడ ఆర్డీటీ లేకపోతే ఆ సంస్థకు వచ్చే నష్టం ఏమీ లేదని, అంతిమంగా ప్రజలు నష్టపోతారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆర్డీటీ పరిరక్షణ కోసం వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో 'సేవ్ ఆర్డీటీ' పేరుతో లక్ష మందితో పోస్టు కార్డులను ప్రధాని నరేంద్రమోదీకి పంపనున్నట్లు ప్రకటించారు. ప్రజల భావోద్వేగాలతో ఆడుకోవద్దని సూచించారు. మతాన్ని బూచిగా చూపి ఆర్డీటీని అడ్డుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**మూతపడే స్థితిలో ఆర్డీటీ** ఆర్డీటీ సంస్థ మూతపడే స్థితిలో ఉందని కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే 2025 ఏప్రిల్ నుంచే ఆర్డీటీ సంస్థకు చెందిన అకౌంట్లు ఫ్రీజ్ అయ్యాయన్నారు. వైఎస్ఆర్‌సీపీ హయాంలో ఆర్డీటీకి ఎలాంటి ఇబ్బందులు కలగలేదని చెప్పారు. ఆర్డీటీ కోసం తాము పాదయాత్ర చేస్తే విమర్శలు చేశారని, ఆర్డీటీ విషయంలో తాము రాజకీయాలు చేయదలచుకోలేదన్నారు. ఆర్డీటీ అనేది ఒక కులం, మతానికి సంబంధించిదని కాదని.. ఇక్కడి ప్రజలకు సంబంధించినది తెలిపారు. ఇక్కడ ట్రిబుల్ ఇంజన్ సర్కార్ ఉందని... మంత్రులు సత్యకుమార్, పయ్యావుల కేశవ్, అహుడా చైర్మన్ ఉన్నా ఎందుకు నచ్చజెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. చివరకు ఆర్డీటీ సంస్థ విలువను ప్రభుత్వమే దెబ్బతీస్తోందన్నారు. మార్చి 10వ తేదీన కుందుర్పిలో 'సేవ్ ఆర్డీటీ' పేరుతో నాలుగు భాషల్లో ప్రధాని మోదీకి లక్ష పోస్టుకార్డులు పంపే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అప్పటిలోగా ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆర్డీటీ బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నిధులపై ఫ్రీజ్ ఎత్తివేయాలన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్..!



**ఫిబ్రవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం అధునాతనంగా ప్రచురించిన 2026 సంవత్సరం క్యాలెండర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన క్యాలెండర్లను జిల్లాలోని అన్ని శాఖలకు పంపిణీ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జేసీ డా. నిధి మీనా, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడి రాజా రత్నం, స్టెప్ సీఈవో నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, డీఐ పిఆర్వో పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# గోపవరం పంచాయితీ పరిసర ప్రాంతాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య!



**ఫిబ్రవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** నియోజకవర్గ పరిధిలోని గోపవరం పంచాయితి భగత్ సింగ్ కాలనీ ద్వారాకానగర్ లలో విద్యుత్ అంతరాయాలు ఉన్నాయని స్థానిక ప్రజలు తెలియజేయగా నేడు ఆప్రాంతాలను విద్యుత్ అధికారులతో కలసి సందర్శించి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య. కాలనీల పర్యటనలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు జబ్బార్ హుస్సేన్,స్థానిక నాయకులు డి గంగా సుధాకర్ యాదవ్,రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకట కృష్ణ యాదవ్,సిమెంట్ చంద్రమోహన్ రెడ్డి, వెంకటరాముడు, శ్రీనివాస్ రెడ్డి,శెట్టి అయ్యా కుళ్ళు శీను యాదవ్ కొండారెడ్డి నరసింహులు ఓబులేసు ఆచారి పామిడి యాదవ్ సునీల్ యాదవ్ లక్ష్మయ్య యాదవ్ పాల్గొన్నారు.

# నైపుణ్య నిధిగా "స్టార్ట్ అప్ కడప" అభివృద్ధి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## స్టార్ అప్ కడప ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష

## నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్




**ఫిబ్రవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** జిల్లా యువతకు నైపుణ్య నిధిగా రూపుదిద్దుకుంటున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్.. రాష్ట్రానికే స్ఫూర్తిగా నిలవనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో పి4 విధానం ద్వారా జిల్లాలో ఇన్నోవేటీవ్ గా నిర్మిస్తున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ నిర్మాణ పనుల పురోగతిపై జేసీ డా. నిధి మీనా తోకలిసి.. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆశించే స్థాయి నుండి శాశించే స్థాయికి ఎదగాలంటే ప్రతిఇంటి నుండి ఒక స్టార్ట్ అప్ గా ఎదగాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి జిల్లా యంత్రాంగం చేసిన సూపకల్పన ప్రతి యువతకు ఆదర్శనీయం అన్నారు. ఇలాంటి స్టార్ట్ ఆప్ కడప కార్యక్రమాన్ని ఆకాంక్ష జిల్లా కడపలో ప్రప్రథమంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పడానికి గర్వపడుతున్నాం అన్నారు. జిల్లాలో రూపుదిద్దుకుంటున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్.. యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక పాత్ర పోషించనుందన్నారు. స్టార్టప్ కడప కేవలం ఒక భవనం మాత్రమే కాదని, ఇది యువత కలలకు రూపురేఖలు ఇచ్చే వేదిక అన్నారు. ఆవిష్కరణ, ఆధునికత, అభివృద్ధికి దిక్సూచిగా నిలవనుందన్నారు. కడపను పారిశ్రామిక, సాంకేతిక దిశలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక మంచి విజ్ఞాన, ఉద్యోగ, ఉపాధి వనరుగా ఉపయోగపడనుందన్నారు. కడప జిల్లా ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరిచే దిశగా "స్టార్ట్ అప్ కడప" పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన.. నిర్మాణ ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను బిల్డింగ్ నమూనా మ్యాపు ద్వారా వివిధ విభాగాల నిర్వహణకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఏడిపి ప్రొఫెషనల్స్, అధికారులు, "స్టార్ట్ అప్ కడప" గురించి పలువురు వారి అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ తో పంచుకున్నారు.

**స్టార్ట్ అప్ కడప నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్....** మంగళవారం మధ్యాహ్నం కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో నిర్మణంలో ఉన్న పి-4 "స్టార్టప్ కడప" సెంటర్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. నాణ్యతలో ఎలాంటి రాజీలేకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, , కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడి రాజా రత్నం, స్టెప్ సీఈవో నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, ఏడిపి యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధుల నుంచి మంచి నీటి కష్టాలు తీర్చాలి

## బురుగువాయి తండా,కన్నయ్య గుంపు గ్రామస్తులకు

## తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలి





**ఎటపాక, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని బూరుగువాయి తండా మరియు లక్ష్మీపురం గ్రామంలోని కన్నయ్య చర్చి గుంపు ప్రజలు చాలా కాలంగా తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు పేర్కొన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ నిధుల నుంచి తక్షణమే మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రటరీకి గ్రామస్తుల సమస్యలను వివరించి, గ్రామాల్లో పర్యటించాలని విన్నవించగా, వారు మంగళవారం బూరుగువాయి తండా మరియు పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలు పడుతున్న తాగునీటి కష్టాలను స్వయంగా పరిశీలించారు. అలాగే బూరుగువాయి తండాలో డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉండటాన్ని గమనించి, తాగునీటి సమస్యతో పాటు పారిశుధ్య సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు గుగులోత్ శ్రీను, మురళి, రాము, బిక్షం, బోడ లింగయ్య తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పశు వైద్య కళాశాలలో శాస్త్రీయ డి వార్మింగ్ పద్ధతుల మీద శిక్షణా కార్యక్రమం



**ఫిబ్రవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పశువైద్య కళాశాల ప్రొద్దుటూరు పరాన జీవశాస్త్ర విభాగము నందు ఈరోజు ఎఫ్ ఏ ఎం ఏ సి హెచ్ ఎ ఆధారిత డివార్మింగ్ పద్ధతులు, గొర్రెల మంద ఆరోగ్యం మరియు మాంస ఉత్పాదకత పెంపొందించడానికి శాస్త్రీయ డి వార్మింగ్ పద్ధతులు పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి నుంచి పరాన్న జీవి శాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ చంగల్ రాయులు గారు మరియు పశు వైద్య కళాశాల ప్రొద్దుటూరు అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ గారు హాజరయ్యారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ జ్ఞాని చరిత కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస నాయక్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ చెంగల్ రాయులు జీవాల ఆరోగ్యం విషయంలో కంటిపొర రంగు ఆధారంగా వాటిలోని పరాన్న జీవుల మరియు జీవాల ఆరోగ్య పరిస్థితిని గుర్తుపట్టడానికి అవకాశం ఉందని ఆ విధంగా గొర్రెల ఆరోగ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ గొర్రెలు ఆరోగ్యంగా ఉండాలంటే క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు మరియు టీకాలు వేసుకోవాలని రైతులకు సూచించారు. డాక్టర్ చరిత ఆధ్వర్యంలో ఇతర కళాశాల అధ్యాపకులు గొర్రెల పెంపకానికి సంబంధించిన సమగ్ర సూచనలు సలహాలు ఇచ్చి రైతుల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. విర్బాక్ కంపెనీ వారు రైతుల కొరకు సప్లిమెంట్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు జమ్మలమడుగు ఎర్రగుంట్ల చాపాడు రాజుపాలెం మండలాల నుంచి 30 మంది గొర్రెల పెంపకదారులు పాల్గొనడం జరిగింది.

# యునాని మెడికల్ కాలేజ్ తో ఎమ్మెల్యే కుటుంబానికే లాభం - రాచమల్లు ఎద్దేవా!



**ఫిబ్రవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఎన్నికల హామీలో భాగంగా ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజ్ ని ఎమ్మెల్యే వరద ఏర్పాటు చేయాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సూచించారు. యునాని మెడికల్ కాలేజ్ రాకతో ప్రొద్దుటూరు విద్యార్థులకు ఒరిగేదేమీ లేదని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపు గత 10 రోజుల క్రితం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రొద్దుటూరుకు యునాని మెడికల్ కాలేజ్ మంజూరు చేయించానని గర్వంగా తెలపడం, కూటమి నాయకులు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా వుందన్నారు. యునాని మెడిసిన్ చదవాలంటే విద్యార్థులు 10 లేదా ఇంటర్మీడియట్ లో అరబిక్ గానీ, పర్షియా కానీ, ఉర్దూ కానీ చదివి వుండాలని, కారణం యునాని విద్య ఉర్దూ లోనే వుంటుందని వివరించారు. నీట్ రాసే విద్యార్థులు తొలుత ఎంబిబిఎస్, ఆ సీట్ రాని పక్షంలో వెటర్నరీ, తదితర విభాగాలు ఎంచుకుని చివరగా ఈ యునాని ని ఎంచుకుంటారని, కర్నూలు లో ఇప్పటికే కళాశాల వున్నా అక్కడ 60 సీట్లు కేటాయిస్తే విద్యార్థులు చేరడంలో ఆసక్తి చూపడం లేదని తెలియజేశారు. యునాని గ్రీకు పదమని, అది గ్రీకు దేశంలో పుట్టిన వైద్యమని, దాన్ని ఇస్లాం మతస్తులు అభివృద్ధి చేశారని, అంతర్జాతీయంగా విలువైనది కాదని స్పష్టం చేశారు. ఎవరూ ఈ మెడికల్ కాలేజ్ ని కోరుకోని కారణంగా, మంత్రి సత్యకుమార్ ప్రొద్దుటూరు వాసి అవ్వడంతో ఈ కాలేజ్ ప్రొద్దుటూరు కు వచ్చిందే తప్పా, దీని కోసం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. మనదేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర, డిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మాత్రమే ఈ కాలేజీ లు వున్నాయని, ఈ వైద్యం చిన్నచిన్న చికిత్సలకే పరిమితమని, కఫింగ్ థెరపీ, మసాజ్, వ్యాయామం, స్నానం ద్వారా వైద్యం దీని ప్రత్యేకత అని తెలిపారు. ఈ కాలేజీ ప్రొద్దుటూరు కు రావడం వలన కేవలం వరదరాజులరెడ్డి కుమారుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ రాజుపాలెం జడ్పీటీసీ పర్లపాడు మహేశ్వర రెడ్డి టెండర్ దక్కించుకొని లాభపడతారని వివరించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఎన్నికలకు ముందు తెలిపిన మెడికల్ కాలేజ్ సాధించని పక్షంలో విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తానని తెలిపారు.

## సీఎం కప్‌లో భద్రాద్రి క్రీడాకారుల ప్రభంజనం

### పతక విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**ఎటపాక, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** సీఎం కప్ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా గర్వపడేలా చేశారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొనియాడారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను ఆయన ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో మన జిల్లా క్రీడాకారులు మొత్తం 54 పతకాలు సాధించి సత్తా చాటారని తెలిపారు. ఇందులో 15 బంగారు పతకాలు,19 రజత పతకాలు, 20 కాంస్య పతకాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పతకాలను సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించడం వల్ల శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని, ప్రభుత్వం క్రీడలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన గుర్తు చేశారు. జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారానికి గాను క్రీడాకారులు జిల్లా కలెక్టర్‌కు మరియు జిల్లా క్రీడల అధికారి (డిఎస్‌ఓ) పరంధామ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు తమలో మరిన్ని విజయాలు సాధించాలనే ఉత్సాహాన్ని నింపిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, కోచ్ కావేటి రమేష్, సీనియర్ అసిస్టెంట్ తిరుమలరావు, పలువురు క్రీడాకారిణులు మరియు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ సాగు ఆగకపోతే కరెంట్ కట్ చేస్తాం.

### విద్యుత్ శాఖ ఎస్ ఈ



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం దొంతికూరు గ్రామంలో మంచినీటి చెరువు సాగుకు అనుమతులు పొంది ఉప్పునీటి సాగు చేస్తున్న రైతుకు మంగళవారం తాసిల్దార్ ఆధ్వర్యంలోని మండల కమిటీ నోటీసులు జారీ చేసింది. కొత్తపల్లి నరసింహమూర్తి అనే వ్యక్తి చేపల చెరువు చేసేందుకు అనుమతి పొందాడు. తర్వాత దానిని రొయ్యల చెరువుగా మార్చాడు. ఉప్పు నీటిని పక్కనే ఉన్న మంచినీటి బోదేలోకి దింపడంతో చుట్టుపక్కల వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో బాధితులు జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ సంబంధిత విషయమై క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు న్యాయం చేయాలని మండల స్థాయి కమిటీని ఆదేశించారు. దీంతో తాసిల్దార్, విద్యుత్ శాఖ ఏఈ, మత్స్యశాఖ ఏఈ, వ్యవసాయ శాఖ తోపాటు సంబంధిత అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. వాస్తవాలను నిగ్గు తేల్చారు. దీంతో కొత్తపల్లి నరసింహమూర్తికి నోటీసులు జారీ చేశారు. చేపల చెరువు గా మార్చుకోవాలని, లేదా విద్యుత్ కనెక్షన్ ను తీసేస్తామని హెచ్చరించారు.

## లబ్ధిదారులు తమ గృహా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

### ----హౌసింగ్ పిడి చిరంజీవి

### లబ్ధిదారులు,హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం



**హెుళగుంద,ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి న్యూస్:** మండలంలో ప్రభుత్వం ద్వారా నిరుపేదలకు ఇచ్చిన పక్కా గృహాల నిర్మాణాన్ని లబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ పిడి చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్క గృహాలు కొన్ని పూర్తి దశలో, మరికొన్ని అసంపూర్తి దశలోనూ,ఇంకా కొన్ని అరకొరగా ఉన్నాయని వాటిని ప్రస్తుత సంవత్సరం మార్చి 26వ తేదీ లోగా లబ్ధిదారులంతా పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు వారు సూచించారు.అలాగే మరికొందరు లబ్దిదారులు థర్డ్ పార్టీ ద్వారా ఇంటి నిర్మాణాలు చేయించుకుంటున్నారనీ, వారు కూడా వారి థర్డ్ పార్టీలకు సెటిల్మెంట్ అమౌంట్ ఇచ్చి వాటిని పూర్తి చేసుకోవాలన్నారు.హౌసింగ్ ఏఈ రవివర్మను నిర్మాణదశలో ఉన్న గృహాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గృహాల నిర్మాణాన్ని పూర్తి చేసుకునేట్లు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈ రవి వర్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ విజయ్ కుమార్,ఎంపీడీవో విజయ లలిత, ఏ ఈ రవి వర్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతుల వ్యవసాయ మోటార్లకు ప్రస్తుత విద్యుత్ సరఫరా సమయంలో మార్పు..!!

**ఫిబ్రవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి , కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మైదుకూరు అసెంబ్లీ నియోజక పరిధిలో ఉన్న మైదుకూరు, ఖాజీపేట,దువ్వూరు అలాగే చాపాడు మండలములో ఉన్న విద్యుత్ ఉపకేంద్రముల ద్వారా సరఫరా జరుగుతున్న వ్యవసాయ బోర్లకు నేటినుంచి ప్రస్తుతము ఇస్తున్న 3-పేజుల విద్యుత్ సరఫరా సమయములు తప్పని పరిస్థితుల్లో మార్పుచేయటం జరుగుతుందని, గత కొద్దిరోజులుగా 11కే.వి. వ్యవసాయ ఫీడర్లలో లోడ్ ఎక్కువగా పెరిగినందున ప్రస్తుతము ఉన్న విద్యుత్ లైన్ మరియు ట్రాన్స్ఫార్మర్ ల సామర్థ్యం దృష్ట్యా ప్రతి సబ్ స్టేషన్ నుండి రెండు గ్రూపులుగా విభజించి 3-ఫేజ్ విద్యుత్ సరఫరా చేయటం జరుగుతుంది.

**సమయ వేళలు: A-గ్రూపు:** ఉదయం 4 గంటల నుండి 11గంటల వరకు అలాగే రాత్రి 10గంటల నుండి 12గంటల వరకు.

**B-గ్రూపు:** ఉదయం 11గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మరియు రాత్రి 10గంటల నుండి 12గంటల వరకు.విద్యుత్ లైన్ లలో, సబ్ స్టేషన్ లలో ఉన్న పరికరములకు ఎటువంటి నష్టం కలుగకూడదు అనే ముందస్తు ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకోవటం జరిగినది. కనుక రైతు సోదరులు గమనించి సహకరించాలని, ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా ఏవైనా చిన్న మార్పులు అవసరం అయితే మీ మండల విద్యుత్ అధికారిని సంప్రదించమని డివిజనల్ అధికారి తెలియజేశారు.

## ఏజెన్సీ ప్రాంత మేల్, ఫిమేల్ సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయండి:


### ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్




**కూనవరం ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి) :** ఈ రోజు ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ రాజమండ్రి జోన్ 2 వారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఏజెన్సీ ఏరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో ఖాళీ గా ఉన్న ఆడ, మగ,సూపర్వైజర్ పోస్ట్ లను భర్తీ చేయాలని రీజినల్ డైరెక్టర్ సూపరింటెండెంట్ కి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించడం జరిగింది, సూపర్వైజర్ పోస్టుల భర్తీ చేయడం వలన ఉద్యోగుల మధ్యన సమన్వయం మంచిగా ఉంటుంది అలాగే ఏజెన్సీ ప్రాంత ఉద్యోగలను ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులతోనే భర్తీ చెయ్యాలని కోరడం జరిగింది, అలా జరగని పరిస్తితిలో ఉద్యోగులు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులు యూనిటీ గా ఉండాల్సిన అవసరం ఉందని అలా ఉండకుండా వేరే యూనియన్ ల మాయలో పడి డబ్బులు ఇచ్చి మోస పోవద్దని హెచ్చరించారు, ఏజెన్సీ ప్రాంత మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు ఉద్యోగులకు ఎప్పుడు అందు బాటులోనే ఉంటున్నారని అసోసియేషన్ వారికి సమస్యలు చెప్పి పరిష్కరించడానికి ఉద్యోగులు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం వేంకటేశ్వర రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు సున్నం శ్రీ రాములు దొర, పోలవరం జిల్లా మహిళా నాయకులు జి చంద్రమ్మ, ఆత్రం రోజారామనీ ,ఏలూరు జిల్లా మహిళా నాయకులు కోటం. సువర్ణ, టి వెంకటలక్ష్మి, యం వి మహాలక్ష్మి, బి సుజాత, జి.గంగాదేవి, కె. వెంకటలక్ష్మి, పి వెంకటలక్ష్మి పాల్గొన్నారు

## ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ సి ఈ ఓ కు సిఎస్ఆర్ లీడర్ షిప్ అవార్డు.




**ముత్తుకూరు , ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి ) :** ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జి ఇండియా లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జన్మే జయ మహా పాత్రకు జాతీయస్థాయిలో సిఎస్ఆర్ లీడర్ షిప్ అవార్డు వచ్చింది. మంగళవారం ప్రాజెక్టు యాజమాన్యం ఈ విషయాన్ని మీడియా పరంగా తెలియజేసింది. టైమ్స్ ఫౌండేషన్ మరియు టైమ్స్ ఆఫ్ ఇండియాఆధ్వర్యంలో న్యూఢిల్లీ లో నిర్వహించిన జాతీయ సి ఎస్ ఆర్ సమ్మిట్ 2026 లో 'డిస్టింగ్విష్డ్ లీడర్‌షిప్ అవార్డు'ఆయనకు ప్రధానం చేశారు.సమాజ ఆరోగ్యం, సంక్షేమ రంగాలలో విశేషసేవలందించినందుకు గాను ఈ పురస్కారాన్ని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ గారు, భారతీయ సి ఎస్ ఆర్ రంగ ప్రముఖుల్లో ముఖ్యుడు భాస్కర్ ఛటర్జీ, ఐఏఎస్ (విరమణ) సమక్షంలో అందజేసినారు. ఈ సందర్భంగా సీఈఓ జన్మేజయ మహాపాత్ర మాట్లాడుతూ ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడం ప్రాజెక్టు బృందం చేసిన నిరంతర కృషికి మరియు సమాజ ఆరోగ్యాభివృద్ధి పట్లనిబద్ధతకు నిదర్శనంఅన్నారు.ఆరోగ్యవంతమైన, స్థిరమైన భవిష్యత్తు నిర్మాణ దిశగా ప్రయత్నాలను మరింత బలపరుస్తూ ముందుకు సాగుతాముఅని తెలిపారు. ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ తన ప్రభావవంతమైన సి ఎస్ ఆర్ కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో 10 లక్షలకుపైగా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొచ్చినట్లు ఆయన వెల్లడించారు. జాతీయస్థాయి సి ఎస్ ఆర్ సమ్మిట్ పరిశ్రమల నాయకులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత రంగంలో ఉత్తమ పద్ధతులు, వినూత్న ఆవిష్కరణలను పంచుకునే వేదికగా నిలుస్తుందని ఆయన అన్నారు.

## పర్మినెంట్ సెక్రటరీ నియమించండి..



**కూనవరం ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి ) :** పోలవరం జిల్లా.కూనవరం :-మండలంలోని పెద్దార్కూర్ పంచాయతీ లో పర్మనెంట్ సెక్రటరీ నియమించాలని స్థానిక సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ అమ్మాజి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరావు కి వినతిపత్రం అందజేశారు.10 నెలల కాలంగా లింగాపురం సెక్రటరీ గా ఉన్నా రాజకుమార్ పెద్దార్కూర్ పంచాయతీ కి విధులు నిర్వర్తిస్తున్నాడని అక్కడి చాలా దూరం ఉండడం వల్ల పంచాయితీ పరిధిలోని ఉన్న ప్రజలకు మంచినీటి సమస్యలు, శానిటేషన్ వంటి వాటిని పరిష్కారం చేయడంలో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇదే పెద్దార్కూర్ పంచాయితీ లో ఉండవల్సిన సెక్రటరీ ని డిప్టేషన్ వెళ్లడం జరిగిందని అన్నారు.దాని వల్ల రాజు కుమార్ కు అదనపు బాధ్యత లు తీసుకోవడం జరిగిందని అన్నారు.తక్షణమే పర్మనెంట్ సెక్రటరీ ని నియమించాలని కోరారు ఈ కార్యక్రమం లో ఎక్స్ ఎంపీటీసీ మేకల నాగేశ్వరావు, గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య, కూటూరు సర్పంచ్ వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు మహాత్మ గంజళ్లి బడేసాహెబ్ తాత ఉరుసు మహోత్సవం పాల్గొన్న కార్ మురహర రెడ్డి



**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని సద్గురు మహాత్మ గంజళ్లి బడేసాహెబ్ తాత ఉరుసు మహోత్సవం లో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె .ర్ మురహరి రెడ్డి ,పార్టీ కార్యకర్తలతో కలసి సద్గురు మహాత్మ గంజిల్లా బడేసాబ్ తాత దర్గాను దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడే సాహెబ్ తాత మహిమాన్వితుడు ఆయన దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం అలాగే ప్రజల సుభిక్షంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ కుమార్,పరమేష్, చిరంజీవి,సూర్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## మాచాపురం కోటమ్మ అవ్వ దేవరలో సేవా స్ఫూర్తి చాటిన బుట్టా ఫౌండేషన్

### - భక్తులకు నిరంతర మంచినీటి సదుపాయం



**నందవరం ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో ఘనంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ కోటమ్మ అవ్వ దేవర సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఎండ తీవ్రత మధ్య తాగునీటి కొరత తలెత్తకుండా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల అధ్యక్షులు జె. శివారెడ్డి గౌడ్, మండల ఉపాధ్యక్షులు మాచాపురం కోటేశ్వరరావు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ సమన్వయకర్త బుట్టా రేణుక గారిని సంప్రదించి భక్తుల కోసం తక్షణమే మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.నాయకులు అభ్యర్థనకు బుట్టా రేణుక గారు వెంటనే స్పందిస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుండే తన భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠకి సమాచారం అందించారు. స్పందనలో వేగం, సేవలో నిబద్ధత చూపిన ఆయన ఆధ్వర్యంలో బుట్టా ఫౌండేషన్ ద్వారా తక్షణమే మంచినీటి ట్యాంకర్లు మాచాపురం గ్రామానికి తరలించి ఏర్పాటు చేశారు.దేవరకు విచ్చేసిన భక్తులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగించడంతో గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. సేవా దృక్పథంతో ముందుకొచ్చిన బుట్టా కుటుంబాన్ని స్థానికులు అభినందించారు. సామాజిక బాధ్యతతో, ప్రజల అవసరాలకు స్పందించే నాయకత్వం ఇదేనని పలువురు కొనియాడుతున్నారు.

# చుండూరు మండలంలో పనితీరు మెరుగుపర్చాలి

## నిర్లక్ష్యానికి తావులేదు -- అధికారులకు కలెక్టర్ కఠిన హెచ్చరిక

**బాపట్ల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** చుండూరు మండలంలో ప్రభుత్వ పథకాల అమలు, విద్యా రంగం, ఉపాధి హామీ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరులో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మండలస్థాయి అధికారులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.విద్యా రంగంలో పురోగతి లేకపోవడంపై కలెక్టర్ ప్రశ్నించారు. విద్యార్థుల హాజరు నూరు శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలో 22 మంది డ్రాప్‌ఔట్స్ ఉండడం ఆందోళనకరమన్నారు. ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన పనితీరుతో ఉత్తీర్ణత శాతం పెరగాలని సూచించారు.అక్షరాంధ్ర కార్యక్రమం అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందని తెలిపారు. 15 సచివాలయాల పరిధిలో కేవలం 2,280 మందినే ఎంపిక చేయడాన్ని సమీక్షిస్తూ, నిరక్షరాస్యులైన ప్రతి వయోజనుడిని అక్షరాస్యుడిగా చేయాలన్నారు. ఆలపాడు స్వర్ణ సచివాల యంలో సిబ్బంది హాజరు, పనితీరు సంతృప్తికరంగా లేదని పేర్కొన్నారు. రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో సర్వేయర్ల డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని ఆదేశించారు.యడ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు కేవలం 66.78 శాతమే పూర్తి కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఉపాధి కల్పనలో లోపాలు సరిచేయాలని సూచిం చారు. అభివృద్ధి కార్యక్రమాల్లో సచివాలయ సిబ్బందిని సమర్థంగా వినియోగించాలని చెప్పారు.అధికారులు క్రమశిక్షణతో, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని, ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగితేనే స్పష్టమైన పురోగతి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఉద్యానవన శాఖ ఏడి ఎంఏ కలీం, చుండూరు తహసీల్దార్, ఎంపీడీవో మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి లేదా మార్చి 2న చలో విజయవాడ

**చింతూరు. ఫిబ్రవరి 24.ప్రజాజ్యోతి.:** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడి రిలే నిరాహార దీక్ష శిబిరానికి ముఖ్య అతిథులుగా పోలవరం జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వరి. తుమ్మల ఎంపిటిసి వేక రాజ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలు పెంచాలి. ఏదైతే సమ్మె కాలంలో అంగన్వాడీలు చేస్తున్నటువంటి సమ్మె టెంట్లు దగ్గరికి ఈ కూటమి నాయకులు వెళ్లి మేము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా సమ్మె కాలంలు ఇచ్చిన హామీలు అన్ని కూడా నెరవేర్చుమని ఆరోజు అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు అంగన్వాడి సమస్యలు మీద ఏ ఒక్క రోజు కూడా మాట్లాడిన దాకా లేవని అన్నారు. అంగన్వాడి కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ ఉ న్న వర్కర్ల అందరిని కూడా మెయిన్ సెంటర్ గా మార్చాలి. గాడ్యూటీ అమలుకు గైడ్లెన్స్ రూపొందించాలి వేతనాలతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి. అంగన్వాడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చేయాలి. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలి. లబ్ధి దారులకు బియ్యం పప్పు ఆయిల్ కందిపప్పు పాలిటీలు పెం చాలి మెనూ చార్జీలు పెంచాలి. ప్రభుత్వమే గ్యాస్ సరిపడా చేయాలి. అని అన్నారు. అనంతరం గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్మి కులు చేస్తున్నటువంటి నిరాహార దీక్షలకి గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పొడియం లక్ష్మణ్ అంగన్వాడీ కార్మికులు నూకరత్నం. చిట్టమ్మ. చుక్కమ్మ. దుర్గ. విజయ. వసంత.. తదితరులు కార్మికులు పాల్గొన్నారు




# ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## ప్రతి కేంద్రం వద్ద పోలీసుల ప్రత్యేక నిఘా -- ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ



**బాపట్ల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ దుకాణాలు, ఇంటర్నెట్ సెంటర్లు తదితర కమ్యూనికేషన్ కేంద్రాలను పరీక్షలు పూర్తయ్యేంతవరకు మూసివేయాలని ఆదేశించారు.డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాళ్ల వద్ద గుంపులు గుమికూడకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా మార్గదర్శక చర్యలు అమలు చేస్తున్నారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటోంది. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే విధంగా కట్టుదిట్టమైన బందోబస్తు కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## స్కూల్ బాలికను వేధించిన కేసులో యువకుడు అరెస్ట్




**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 24 ::** కామరాజుపేట హై స్కూల్ నందు 7 వ తరగతి చదువుతున్న బాలికను కొత్తపల్లి గ్రామానికి చెందిన కాళ్ళ రాకేశ్ ఏ రాకీ అనువాడు బాలిక స్కూల్ వెళ్ళు క్రమంలో ఆమెను ఆపి ప్రేమ పేరుతో వేధిస్తున్నాడన్న బాలిక తల్లి ఫిర్యాదు పై పోక్సో కేసు నమోదు చేసి, సదరు రాకేశ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజ మహేంద్రవరం 1వ అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారివద్ద హాజరుపరిచినట్లు గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు, మహిళల పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎలాంటి వేధింపులు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# నేడే ఎస్ టి యు సమర శంఖం

## చలో విజయవాడకు కదిలిన ఎస్టీయూ నాయకులు




**హోళగుంద, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి న్యూస్** – ఉపాధ్యాయుల న్యాయమైన హక్కుల సాధన కోసం స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ ) పిలుపునిచ్చిన "చలో విజయవాడ" కార్యక్రమానికి జిల్లాలోని ఎస్టీయూ నాయకులు మరియు ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లారు.ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, నాయకులు విజయవాడకు బయలుదేరారు..ముఖ్యంగా క్రింది డిమాండ్లను సాధించేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నమని,పి ఆర్ సి కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలి,30% మధ్యంతర భృతి (ఐ ఆర్ ) మంజూరు చేయాలని,సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి,57జిఓ ను అమలు చేయాలని పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్లకు ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని, ఉద్యమాన్ని విజయవంతం చేయాలని, ఇది ఉపాధ్యాయ ఐక్యతకు నిదర్శనమని నాయకులు బి. నాగరాజు, జి. వీరచంద్ర యాదవ్, బి. నాగరాజు, గంగా నాయక్, పాండురంగ,శరణ బసప్ప,సుభాన్, శ్రీనివాసులు, హనుమంతప్ప, నౌనేపటి తదితరులు పేర్కొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

### 100% హాజరు



**హోళగుంద, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి న్యూస్** –ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి.హోళగుంద జూనియర్ కళాశాలలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు మొత్తం 108 మంది విద్యార్థులకు గాను అందరూ హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు.పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసిన నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష ప్రారంభ సమయం కంటే దాదాపు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు.ప్రతి పరీక్ష హాలులో సీసీ నిఘాలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మొదటిరోజు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు.

# నరసింహ మాలాధారులు అహోబిలంకి పయనం



**శిరివెళ్ళ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి గురు స్వామి లక్ష్మీ నరసింహుడు ఆధ్వర్యంలో మాలదారులు సుమారు 30 మంది భక్తులు స్వామి మాల ధరించిన స్వాములు 41 రోజులు పాటు భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో కఠోర దీక్ష, చేసి, ప్రత్యేక పూజలు, దీక్ష విరమణ చేసి అహోబిలానికి మంగళవారం బయలుదేరారు. 11 మంది స్వాములు కాలినడకన అహోబిలానికి బయలుదేరారు.స్థానిక రామాలయం లో గురుస్వాములతో ఇరుముడి కట్టించుకుని మేళతాళాలతోబయలుదేరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, బంధుమిత్రులు, శ్రేయోబి. లాషులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబెర్ గా జి కె సుధాకర్



**హోళగుంద, ఫిబ్రవరి 24, ప్రజా 2జ్యోతి న్యూస్** – ఉరుకుంద లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబెర్ గా ఎండీ హళ్లి సర్పంచ్ సుధాకర్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న తనకు కష్టానికి ప్రతిఫలం దక్కినందుకు ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ కి నీతి నిజాయితీ నిబద్ధతతో పని చేసిన నిజమైన కార్యకర్తకు సముచిత గౌరవం దక్కిందన్నారు. ఉరుకుంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబెర్ గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ,కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగ రాజు, ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి లకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు

# శ్రీ శ్రీ కోటమ్మ అవ్వ దేవర మహోత్సవం సందర్బంగా ఉచిత త్రాగునీటి సరఫరా



### ఎమ్మెల్యే బీవి

**నందవరం ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):** మండలం మాచాపురం గ్రామం లో శ్రీ కోటేశ్వర అవ్వ దేవర సందర్భంగా ఎమ్మిగనూరు నియోజవర్గం శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, నందవరం మండలం అధ్యక్షులు ఖాసీం వలి సహకారంతో యువ నాయకుడు బడేసావలి సహకారంతో ఉచిత మంచి తాగునీరు ట్యాంకరు సరఫరా చేయడం జరిగింది.గ్రామం మంచి నీటి సరఫరా కోసం సహకరించినందుకు ఎమ్మెల్యే బీవి జై నాగేశ్వర్ రెడ్డి కి మా గ్రామ నాయకులు కాశీం వలికి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజాన్,హనుమంతు, కోదండ రాముడు, సత్య రెడ్డి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం



**చింతూరు.ఫిబ్రవరి 24.ప్రజాజ్యోతి :** చింతూరు మండల జనసేన పార్టీ నాయ కులకు జనసైనికులకు వీర మ హిళలు అధి నేత కొణిదెల ప వన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకో వాలని చింతూరు మండల నాయకులు ఒక ప్రకటనలో కోరారు. ప్రతి సంవత్సరం జ రుగుతున్న విధంగానే ఈ సం వత్సరం 20లక్షలు పైగా సభ్యత్వాలు నమోదు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇది జనసేన పార్టీకి ఒక శుభ పరిణామశీ ,ఆసక్తి వున్న ప్రతి జనసైనికుడు ముందుకు వచ్చి సభ్యత్వం నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు.పార్టీ సభ్యత్వంతో పాటు (ఇన్సూరెన్స్ ) ప్రమాద వశాత్తు మరణిస్తే 5 లక్షల ప్రమాద భీమా వర్తిస్తుంది, కావున ప్రతి ఒక్కరు సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరుకుంటూ చింతూరు జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షులు తీగల రవి ప్రధాన కార్యదర్శి బేడే సతీష్ సీనియర్ నాయకులు పెయ్యాల నాగేశ్వర్రావు సంయుక్త కార్యదర్శులు పొడియం నాగార్జున, పెయ్యాల ప్రవీణ్,యూత్ నాయకులు మల్లిపూడి సతీష్, బాబుదీన్ జనసేన విరమహిళ తీగల కవిత తదితరులు పాల్గొన్నారు

## కొండకు బయలుదేరిన నరసింహ స్వాములు.



**రుద్రవరం ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ :** అహోబిలానికి మేల తాళాలతో వెళుతున్న మాలాదారులు రుద్రవరం మండల కేంద్రంతో పాటు అనేక గ్రామాలలో అహోబిల లక్ష్మీనరసింహస్వామి మాలాదారులు ఇరుముడులతో వందలాదిమందిగా మేళ తాళాలతో కుటుంబ బంధువుల సన్నిహితుల మధ్య అహోబిలానికి మంగళవారం బయలుదేరారు. అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ప్రారంభం రోజున నరసింహస్వామి పసుపు వర్ణం దుస్తులను ధరించి మాలలు వేసి భక్తిశ్రద్ధలతో 41 రోజులపాటు దీక్షలు చేసి మంగళవారం ఇరుముడులతో కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల సమక్షంలో ఇరుముడలను తలపై ధరించి అహోబిల లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి చేరేందుకు వందలాదిమంది కాలినడకన బయలుదేరారు.

# పునర్వికకు పునర్జన్మ కోసం గోకవరంలో సేవా హస్తం

-- రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేత



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 24 ::** పునర్వికకు పునర్జన్మ కల్పించే లక్ష్యంతో గోకవరంలో సేవా కార్యక్రమం చేపట్టారు. గోకవరం మాజీ జడ్పిటిసి పాలూరి బోసుబాబు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గునీపే భరత్ ఆధ్వర్యంలో యువత కలిసి చందా వసూలు కార్యక్రమాన్ని నిర్వహించారు. నిన్న గోకవరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రూ.2,600 చందా రూపంలో సేకరించారు. అదేవిధంగా గోకవరం మండలం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు అందించిన ఆర్థిక సహాయం కూడా కలిపి మొత్తం రూ.30,000 సేకరించబడింది. ఈ మొత్తాన్ని గోకవరం తహసీల్దార్ రామకృష్ణ చేతుల మీదుగా పునర్వికకు అందజేశారు. ఈ సందర్భంగా పునర్వికకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పాలూరి బోసుబాబు, గునీపే భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు

# పోరుమామిళ్ల తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి పదోన్నతి:

డిప్యూటీ కలెక్టర్‌గా నియామకం



**పోరుమామిళ్ల అర్బన్ ఫిబవరి 24(ప్రజా జ్యోతి (ప్రతినిధి) :** పోరుమామిళ్ల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ రెడ్డి పదోఉన్నతి పొందారు. ఆయనను డిప్యూటీ కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.పదోన్నతి పొందిన అ చంద్రశేఖర్ రెడ్డిని అన్నమయ్య జిల్లా మదనపల్లెకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పోరుమామిళ్ల మండలంలో తహశీల్దార్‌గా పనిచేసిన కాలంలో ఆయన తనదైన ముద్ర వేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, పరిపాలనలో పారదర్శకతను పాటిస్తూ స్థానిక ప్రజల మన్ననలు పొందారుపదోన్నతి తహశీల్దార్ నుండి డిప్యూటీ కలెక్టర్‌గా.కొత్త పోస్టింగ్ మదనపల్లె, అన్నమయ్య జిల్లా.ప్రజా స్పందన సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న చంద్రశేఖర్ రెడ్డికి పదోన్నతి రావడం పట్ల పోరుమామిళ్ల ప్రాంత ప్రజలు, రెవెన్యూ సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అన్నం.. పరబ్రహ్మ స్వరూపం...

- ఘనంగా ముగిసిన చిన్న బండార్లమ్మ 23 వ వార్షికోత్సవం
- ముగింపు సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వెలసిన శ్రీ చిన్న బండార్లమ్మ 23 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిసాయి.ప్రతీ ఏడాది మహా శివరాత్రి సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు చిన్న బండార్లమ్మ ఉత్సవ కమిటీ , వర్తక వ్యాపారస్తుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి అమ్మవారి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు.

# గిరిజన ప్రాంతాల్లో ఉండే బీసీ ఎస్సీ మైనార్టీలకు ప్రత్యేకమైన చట్టపరమైన ప్రతిపాదనలు

**ఫిబ్రవరి 24: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** ఎబీసీలకు సంబంధించి ఇటీవల కొన్ని కీలకమైన చట్టపరమైన ప్రతిపాదనలు మరియు ప్రభుత్వ నిర్ణయాలు చర్చల్లో ఉన్నాయి.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జరుగుతున్న తాజా పరిణామాలను కింద గమనించవచ్చు:

ఆంధ్రప్రదేశ్‌లో బీసీ రక్షణ చట్టం (BC Protection Act) :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీలపై జరిగే దాడులు, వేధింపులు మరియు సామాజిక బహిష్కరణలను అరికట్టడానికి "బీసీ రక్షణ చట్టం" (BC Protection Bill) తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది.

**శిక్షలు:** చట్టం ప్రకారం బీసీలపై అఘాయిత్యాలకు పాల్పడితే 6 నెలల నుండి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

**ప్రత్యేక కోర్టులు:** కేసుల త్వరితగతిన విచారణ కోసం ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వంలు భావిస్తున్నాయి .

**ప్రస్తుత స్థితి:** ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వ పరిశీలనకు పంపినట్లు సమాచారం (ఫిబ్రవరి 2026 నాటికి).

**రిజర్వేషన్లు మరియు స్థానిక సంస్థల ఎన్నికలు ఆంధ్రప్రదేశ్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 'రాజీవ్ రంజన్ మిశ్రా' నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేశారుఈ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్ల ప్రక్రియ సాగుతుంది.

**తెలంగాణ:** తెలంగాణలో బీసీ సంఘాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో (వీూజ, ్గూజ) 42 శాతం రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేస్తున్నాయి.

**దీనిపై న్యాయపరమైన అంశాలు పరిశీలనలో ఉన్నాయి.:** ముఖ్య గమనిక: జాతీయ స్థాయిలో కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగానే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఉండాలని పార్లమెంటులో పలువురు ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు.

**దీనిపై కేంద్రం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు.:** ఏజెన్సీ (షెడ్యూల్డ్ ఏరియా) ప్రాంతాల్లో నివసించే బీసీల పరిస్థితి మైదాన ప్రాంతాల కంటే భిన్నంగా ఉంటుంది. ఇక్కడ ఇప్పటికే ఉన్నూాజుూూ చట్టం మరియు 1/70 చట్టం వంటివి గిరిజనులకు (్రూ) ప్రత్యేక రక్షణలు కల్పిస్తున్నాయి.ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన "బీసీ రక్షణ చట్టం" (దీజ ్రాతీశీవష్ఱశీఅ ాూఽ) ఏజెన్సీలోని బీసీలకు ఏ రకంగా అండగా నిలుస్తుందో ఇక్కడ చూడవచ్చు:

1. సామాజిక భద్రత మరియు రక్షణ

ఏజెన్సీ ప్రాంతాల్లో బీసీలు అల్పసంఖ్యాక వర్గంగా ఉంటారు. కొన్ని సందర్భాల్లో స్థానిక వివాదాలు లేదా సామాజిక వివక్ష ఎదురైనప్పుడు, ప్రస్తుతం ఉన్న చట్టాలు (SC/ST Act వంటివి) బీసీలకు వర్తించవు.

**దాడుల నివారణ:** బీసీలపై భౌతిక దాడులు లేదా వేధింపులు జరిగినప్పుడు ఈ కొత్త చట్టం కింద కఠినమైన చర్యలు తీసుకోవచ్చు.

**సామాజిక బహిష్కరణ:** ఏజెన్సీ గ్రామాల్లో బీసీ కుటుంబాలను సామాజికంగా వెలివేయడం లేదా బహిష్కరించడం వంటివి జరిగితే, ఈ చట్టం ప్రకారం అది నేరంగా పరిగణించబడుతుంది.

2. రాజకీయ ప్రాతినిధ్యం మరియు హక్కులుఏజెన్సీ ప్రాంతాల్లో పంచాయతీ రాజ్ చట్టం (్రజుూూ) ప్రకారం సర్పంచ్ పదవులు ఎక్కువగా గిరిజనులకే (్రూ) కేటాయించబడతాయి. అయితే వార్డు మెంబర్/ఇతర **పదవులు:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన వార్డు స్థానాల్లో లేదా ఇతర పదవుల్లో బీసీలు పోటీ చేసినప్పుడు వారికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఈ రక్షణ చట్టం ఉపయోగపడవచ్చు.

**రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక:** ఈ కమిషన్ ఏజెన్సీ ప్రాంతాల్లోని బీసీల వెనుకబాటుతనాన్ని కూడా ప్రత్యేకంగా అధ్యయనం చేస్తే, అక్కడ వారికి రావాల్సిన వాటా (రిజర్వేషన్లు) మరింత స్పష్టంగా దక్కే అవకాశం ఉంది.

3. ఆర్థిక మరియు వృత్తిపరమైన రక్షణ

ఏజెన్సీలో నివసించే బీసీలు ఎక్కువగా చేతివృత్తులు (కుమ్మరి, కమ్మరి, మంగలి, చాకలి మొదలైనవి) లేదా చిన్నపాటి వ్యాపారాలపై ఆధారపడతారు.

**వృత్తి ఆటంకాలు:** బీసీలు తమ కులవృత్తులను చేసుకునే క్రమంలో ఎవరైనా అడ్డుపడితే ఈ చట్టం ద్వారా రక్షణ పొందవచ్చు.

**నివాస స్థలాలకి :** ఏజెన్సీలో 1/70 చట్టం వల్ల ఇప్పటివరకు ఇబ్బందులు అయితే, ఉన్నాయి ఈ కొత్త రక్షణ చట్టం ద్వారా బీసీలకు ఉన్న ఆస్తులకు లేదా వారు నివాస లకు చట్టపరమైన భద్రత కల్పించేలా నిబంధనలు చేర్చే అవకాశం ఉంది. అయితే ఇక్కడ ఈ నిబంధ నలు చేర్చే ముందు వారు ఎంత కాలం నుండి ఉంటున్నారని విషయాలను పరిగణంలోనికి తీసుకోవచ్చు.

4. ప్రత్యేక కోర్టులు మరియు తక్షణ న్యాయం

**త్వరితగతిన విచారణ:** ఈ చట్టం కింద ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసే ప్రత్యేక కోర్టులు, ఏజెన్సీలోని బీసీలు ఎదుర్కొనే వేధింపుల కేసులను వేగంగా పరిష్కరించడానికి తోడ్పడతాయి. దీనివల్ల కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరగాల్సిన అవసరం తప్పుతుంది.

**ముఖ్యమైన విషయం:** చట్టం ఇంకా అమలులోకి వచ్చే ప్రక్రియలో (కేంద్రం/రాష్ట్ర స్థాయి చర్చల్లో) ఉంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా, ఈ చట్టంలోని సెక్షన్లు అక్కడ ఉన్న పాత చట్టాలతో విభేదించకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

## బాపట్లలో అన్న క్యాంటీన్లపై రాష్ట్ర సీఈవో సమీక్ష

సేవల ప్రమాణాలు నిలబెట్టాలి -- పి. వాసుదేవ్



**బాపట్ల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పేద మరియు నిరుపేద ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని అన్నా క్యాంటీన్ ట్రస్ట్ రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి. వాసుదేవ్ స్పష్టం చేశారు. బాపట్ల పట్టణంలోని అన్న క్యాంటీన్ నిర్వహణపై ఆయన కమిషనర్ ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం సమయానికి, పరిశుభ్రతతో కూడిన ఆహారం అందించాల్సిన బాధ్యత అధికారులదని పేర్కొన్నారు. క్యాంటీన్లు ప్రజలకు నమ్మకస్థానాలుగా మారాయని, అదే నమ్మకాన్ని కొనసాగించేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని తెలిపారు.ఇటీవల నిర్వహించిన సర్వేలో బాపట్ల అన్న క్యాంటీన్ల సేవలపై 91 శాతం మంది లబ్ధిదారులు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇది సిబ్బంది కృషికి నిదర్శనమని ప్రశంసిస్తూ, ఇదే విధంగా సేవల ప్రమాణాలు కొనసాగించాలని సూచించారు.ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, సిబ్బంది హైజీన్, లబ్ధిదారులతో మర్యాదపూర్వక వ్యవహారం వంటి అంశాల్లో ఎటువంటి రాజీ ఉండదని హెచ్చరించారు. ఫిర్యాదులు వచ్చిన పక్షంలో వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఉత్తర్వులు మరియు బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, వాసుదేవ ఆదేశాల మేరకు అన్న క్యాంటీన్ల సేవలను మరింత మెరుగుపరచేందుకు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో బాపట్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, యస్.యస్.ఆర్. కృష్ణా రెడ్డి, పొన్నూరు మున్సిపాలిటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,రేపల్లె మున్సిపాలిటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,అన్న క్యాంటీన్ నిర్వాహకులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దార్యూర్ పంచాయతీకి పర్మినెంట్ సెక్రటరీని నియమించండి

ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన సర్పంచ్,ఎంపీటీసీ



**కూనవరం, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** కూనవరం మండల పరిధి లోని పెద్దార్యూర్ పంచాయతీకి తక్షణమే పర్మినెంట్ సెక్రటరీని నియమించాలని స్థానిక సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ అమ్మాజి డిమాండ్ చేశారు. మంగళవారం కూనవరం ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావుకు వారు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 10 నెలలుగా పెద్దార్యూర్ పంచాయతీకి శాశ్వత సెక్రటరీ లేకపోవడంతో పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం లింగాపురం సెక్రటరీగా ఉన్న రాజకుమార్ ఇక్కడ అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, అయితే లింగాపురం నుండి పెద్దార్యూర్ చాలా దూరంగా ఉండటం వల్ల ప్రజలకు అందుబాటులో ఉండలేకపోతున్నారని పేర్కొన్నారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో మంచినీటి సమస్యలను పరిష్కరించే వారు కరువయ్యారు అని. గ్రామంలో శానిటేషన్ పనులు పర్యవేక్షించే నాథుడు లేక అపరిశుభ్రత నెలకొంది అని .ఇక్కడ ఉండాల్సిన సెక్రటరీ డెప్యూటేషన్‌పై వెళ్లడంతో, ఇన్‌చార్జ్ సెక్రటరీకి పనిభారం పెరిగి పనులు సకాలంలో జరగడం లేదని వివరించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి పెద్దార్యూర్ పంచాయతీకి పూర్తిస్థాయి సెక్రటరీని కేటాయించాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేకల నాగేశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య, కూటూరు సర్పంచ్ వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల పోరుబాట.. హామీలు నెరవేర్చాల్సిందే!

కూనవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష

కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్



**కూనవరం, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, గత సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం గళమెత్తారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఆకాశాన్నంటుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26,000/- చెల్లించాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మినీ వర్కర్ల సమస్యలను పరిష్కరించి, క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి వారిని మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్స్ కల్పించాలని కోరారు. సూపర్వైజర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. లబ్ధిదారులకు అందించే బియ్యం, పప్పు, నూనె పరిమాణాన్ని పెంచాలి. ప్రీ-స్కూల్ వ్యవస్థను బలోపేతం చేసి, అంగన్వాడీ పిల్లలకు 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేయాలి. అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను యథావిధిగా అమలు చేయాలి. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించని పక్షంలో, రాబోయే రోజుల్లో దశలవారీగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తాళ్లూరి శ్రీనివాసరావు, కొమరం రామకృష్ణ, గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, శ్యామల కృష్ణ, సర్పంచ్ నాగమణి, వెంకమ్మ, ఎంపీటీసీ అమ్మాజి, అంగన్వాడీ ప్రతినిధులు లక్ష్మి ప్రసన్న, ముత్తమ్మ, శ్రీదేవి, లలిత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ జె.ఈ నిర్లక్ష్యంపై అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు బుజ్జి బాబు మండిపాటు.




**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 24. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** బాధ్యతగల ఉద్యోగి బాధ్యతను మరిచి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల పంచాయతీ రాజ్ జె.ఈ నిర్లక్ష్యంపై తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల పంచాయతీ పంచాయతీరాజ్ జే.ఈ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు తీవ్రంగా మండిపడ్డారు. పెద్ద బిడ్డ గ్రామ పంచాయతీ పరిధి కంటి పురం గ్రామ సిమెంట్ రోడ్ అంచనా విశ్వమై అధికారిని కలిసి సమాచారం తెలుసుకుందామన్న అధికారి అందుబాటులో ఉండటం లేదని మూడు వారాలుగా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేసామని అయినప్పటికీ స్పందన లేదని అనంతగిరి మండల ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఇంకా వై.సీ.పీ పాలనలో ఉన్నారని ప్రజా సమస్యల పట్టించుకోవటం లేదని తీవ్రంగా మండిపడ్డారు. అధికారి నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బుజ్జి బాబు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రహదారులుఅభివృద్ధి చెందట లేదని అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే అనంతగిరి మండలంలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తాయని. కానీ అధికారులే అభివృద్ధిని కుంటుపరుస్తున్నారని అధికారుల తీరుపై తీవ్రంగా విమర్శిస్తూ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వములో అభివృద్ధికి పెద్దపీట వేస్తూ నిధులు మంజూరు చేస్తుంటే స్థా స్థానిక ఇంజనీరింగ్ శాఖ అధికారులు నీరుగారిస్తున్నారని ఆరోపించారు

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

– సి హెచ్ ఓ,డి.శోభారాణి వెల్లడి....

రెండు వేల మందికి క్యాన్సర్ సర్వే పూర్తి చేశాం.



ముత్తుకూరు ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ప్రభుత్వవైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి క్యాన్సర్ సర్వేలో కుటుంబం ఆరోగ్య భద్రతా సంరక్షణ సాధ్యమవుతుందని కృష్ణపట్నం గ్రామపంచాయతీ హెల్త్ కమ్యూనిటీ ఆఫీసర్ డి,శోభారాణి అన్నారు, మంగళవారం ఆమె తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణకై ప్రత్యేక దృష్టి పెడుతుందని ప్రజల ఆరోగ్య భద్రతకై అవసరమైన అన్ని రకాల మందులు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు,క్యాన్సర్ సర్వే ప్రక్రియను గత సంవత్సరం అక్టోబర్, నెలలో, ఏ ఎన్ ఎంలు ఆశ వర్కర్స్ ను సమన్వయం చేస్తూ సర్వే ప్రారంభించామని సర్వేలో 18 సంవత్సరాలు నిండిన కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు, ఇప్పటివరకు సుమారు రెండువేల మందికి, పై సర్వే పూర్తి చేశామన్నారు, ఆరోగ్యపరమైన సమస్యలు బిపి, షుగర్, వ్యక్తిగత అలవాట్లు, నోట్లో పుండ్లు,నాలుకపై మచ్చలు, పలు ఆరోగ్య సమస్యలును క్షుణ్ణంగా పరిశీలించి రికార్డు పరంగా నమోదు చేసి క్యాన్సర్ సంబంధిత వ్యాధులను గుర్తించేందుకు వీలుగా ఉంటుందనిసి హెచ్ ఓ, డి,శోభారాణి తెలిపారు, కృష్ణ పట్నం పంచాయతీ పరిధిలోని, కృష్ణపట్నం, గోపాలపురం, ఆర్కాట్ పాలెం, రామ్ నగర్, కావలి హరిజనవాడ సంబంధిత గ్రామాల్లో సర్వేలో భాగంగా సుమారు 50 మందికి ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నట్లుగా గుర్తించి అవసరమైన వైద్య పరీక్షలుకొరకు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు 13 మంది సస్పెక్ట్ లును రెండు నెలల క్రితం పంపించడం జరిగిందని అందులో కృష్ణపట్నం గ్రామానికి చెందిన ఓ మహిళకు సాధారణ గడ్డలు ఉన్నట్లుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు గుర్తించి ఆపరేషన్ చేశారని ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగా ఉందని సి హెచ్ ఓ తెలిపారు, పై గ్రామాల్లో సుమారు 2500 మందికి క్యాన్సర్ సర్వే చేయాల్సి ఉందని ప్రక్రియ కొనసాగుతుందని త్వరలోనే పూర్తి చేస్తామని సిహెచ్ఓ,వెల్లడించారు, పై సర్వే తో కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం,సాధ్యవ ువుతు ందని ఆ దిశగా ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరి ంచి అవసరమైన వైద్య సలహాలను సేవలను, సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు,సర్వే పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని ఆమె తెలిపారు, సి హెచ్ ఓ,డి, శోభారాణి సేవలు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్డిటి సంస్థకు ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయాలి

– మాజీ ఎంపీ.తలారి రంగయ్య.

వైసీపీ ఆధ్వర్యంలో మార్చి 10 నుండి పోస్ట్ కార్డుల ఉద్యమం – అనంత వెంకట్రామిరెడ్డి.



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 24,(ప్రజా జ్యోతి).** : నేడు అనంతపురం వైఎస్ఆర్సీపీ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,మరియు మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా కరువు జిల్లా అయినటువంటి మన అనంతపురం జిల్లా పరిధిలోని ఎన్నో నియోజకవర్గాలకు,మండలాలకు,గ్రామాలకు చెందిన పేద,బడుగు బలహీనవర్గాల ప్రజలకు ఆర్డిటి సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించి,పేదలకు ఉచిత విద్యను,మరియు ఉచిత వైద్యాన్ని అందించిన మొదటి సంస్థ కేవలం ఆర్డిటి సంస్థ మాత్రమే,మరియు సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి,ఉచిత ఇళ్లను కట్టించి పేదలకు అండగా నిలిచిన ఏకైక సంస్థ ఆర్డిటి మాత్రమే, అటువంటిది ప్రస్తుతం జిల్లాలోని ప్రముఖ సేవా సంస్థ అయినటువంటి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) కు ఎదురవుతున్న ఇబ్బందులపై వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,సమన్వయ కర్త మాజీ ఎంపి రంగయ్య మీడియా సమావేశంలో స్పందించారు.మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ,దశాబ్దాలుగా అనంతపురం జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్సిఆర్ఎ రెన్యువల్ చేయాలని వారు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం నిబంధనల పేరుతో అనుమతులు నిరాకరించడం వల్ల పేదలకు అందుతున్న సేవలు నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ,ఆర్డిటి సంస్థకు మద్దతుగా మార్చి 10వ తేదీ నుండి వైఎస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో తలారి రంగయ్య నాయకత్వంలో భారీ ఎత్తున పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా లక్షలాది మందితో నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడికి పోస్ట్ కార్డులు పంపడం ద్వారా తమ నిరసనను మరియు విజ్ఞప్తిని తెలియజేయనున్నట్లు వారు వెల్లడించారు.ఆర్డిటి వంటి సేవా సంస్థపై రాజకీయ వివక్ష చూపడం తగదని,తక్షణమే కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్,బ్రహ్మసముద్రం,శెట్టూరు మండలాల కన్వీనర్లు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి,ఎమ్మెల్సీ.హనుమంతరాయుడు,కంబదూర్ జడ్పీటీసీ గుద్దిళ్ళ నాగరాజు,కళ్యాణదుర్గం వికలాంగుల విభాగం అధ్యక్షులు పాతలింగ పార్టీ ముఖ్య నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముప్పై నెలల డీఆర్ బకాయిలు తక్షణమే చెల్లించాలి - పెన్షనర్ల ఆవేదన.

సహాయ ఖజానాధికారికి విశ్రాంత ఉద్యోగ సంఘం వినతి.



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 24,(ప్రజా జ్యోతి).** : కళ్యాణదుర్గం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగులు మరియు కుటుంబ పెన్షనర్ల సమస్యలపై మంగళవారం విశ్రాంత ఉద్యోగ సంఘ సభ్యులు గళమెత్తారు.స్థానిక సహాయ ఖజానా కార్యాలయంలో సహాయ ఖజానాధికారి (ఎటిఒ) శ్రీమతి సరస్వతి గారికి మరియు ఉప ఖజానాధికారి (ఎస్టీఓ) శ్రీ శ్రీనివాసులు గారికి సంఘ సభ్యులు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.భాదితులు తమ సమస్యను వివరిస్తూ,నిలిచిపోయిన కరువు భృతి (డీఆర్) సుమారు?2018 జూలై నుండి 2020 డిసెంబర్ వరకు పెండింగ్లో ఉన్న 30 నెలల కరువు భృతి డీఆర్ బకాయిలు చాలా మంది కుటుంబ పెన్షనర్లకు మరియు మరణించిన పెన్షనర్ల వారసులకు ఇంకా జమ కాలేదని సంఘ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రభుత్వం ఈ ఆర్థిక ప్రయోజనాన్ని జారీ చేసినప్పటికీ,సాంకేతిక కారణాల వల్లనో లేదా ఇతర జాప్యం వల్లనో క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ,ప్రభుత్వం కల్పించిన ఆర్థిక ప్రయోజనం చిట్టచివరి పెన్షనర్కు కూడా అందేలా చూడటం అధికారుల బాధ్యత.కొంతమందికి లబ్ధి చేకూరి,మరికొందరికి అందకపోవడంతో వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు.వెంటనే పెండింగ్ బకాయిలను పరిశీలించి,అందరికీ న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.?ప్రభుత్వం నుండి రావాల్సిన 30 నెలల డీఆర్ బకాయిలు వెంటనే చెల్లించి,కుటుంబ పెన్షనర్లకు మరియు వారసులకు అండగా నిలవాలని అధికారులు హామీ ఇవ్వాలని సంఘ సభ్యులు కోరారు.ఈ విశ్రాంత ఉద్యోగ సంఘ ప్రధాన కార్యదర్శి తిప్పే స్వామి,పూర్వ అధ్యక్షులు శివప్రసాద్,సభ్యులు మరెన్న,అంపన్న,విజయ్ కుమార్,ఇస్మాయిల్,గంగప్ప,వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం సాయం

పండితవిల్లూరులో ఐ.ఎస్ రాజు సాయం



**పోడూరు, ( ప్రజాజ్యోతి ), ఫిబ్రవరి–24** : విద్యార్థుల భవిష్యత్ ను దిశ నిర్దేశం చేసే పదో తరగతి పరీక్షలు మరో 20 రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాల పని ధినాలకు ముందు, తర్వాత ఉదయ, సాయంత్ర వేళల్లో నిర్వహించే ప్రత్యేక తరగతులకు విద్యార్థులు అలసిపోకుండా శక్తిని పెంచేలా కొందరు దాతలు సాయంగా నిలుస్తున్నారు. పోడూరు మండలం పండితవిల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లోని పదో తరగతి విద్యార్థులకు స్థానికులు ఇందుకూరి శ్రీనివాసరాజు అల్పాహారంగా ఇడ్లీ, పల్లీల చెట్నీ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజును ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, శ్రీనివాసరాజును ప్రత్యేకంగా అభినందించారు.

## అంగన్వాడి ఆయాలకు కనీస వేతనం పెంచాలని కోరుతూ సీడీపీఓ ఆఫీస్ వద్ద నిరసన దీక్ష



**అనంతసాగరం ఫిబ్రవరి 24,ప్రజా జ్యోతి:**అంగన్వాడి ఆయాలకు కనీస వేతనాలు పెంచాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ప్రాజెక్ట్ కార్యదర్శి సునీత,నాగమణి మాట్లాడుతూ 42రోజు చేసిన సమ్మె సందర్భంగా కనీస వేతనం పెంచుతామని మినిట్స్ రాసి ఇచ్చారని,ఎన్నికల ముందు కూటమి నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కచ్చితంగా అంగన్వాడి ల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు.కానీ ఇంతవరకు దానికి సంబంధించిన ఉసే ఎత్తడం లేదని అన్నారు.వేతనలాల పెంపు కోసం, గ్రాటివిటీ గైడ్ లైన్స్ రూపొందించాలని,వేసవి సెలవులు మంజూరు చేయాలని ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఫిబ్రవరి 27వ వరకు నిరసన దీక్షలు సీడీపీఓ ఆఫీస్ వద్ద నిర్వహించామని రేపటి నుండి రెండు రోజులు పీడీ ఆఫీస్ వద్ద దీక్షలు నిర్వహిస్తామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా ఉంటే మార్చి 2వ తేదీ చలో విజయవాడ కు వెళ్లి మహా ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అన్వర్ బాషా,సీఐటీయూ మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్,పెద్ద మస్తాన్ మరియు అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## పునర్విక పాపకు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ నుంచి ఆర్థిక సాయం అందజేత




**చాగలమర్రి , ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి న్యూస్** : వెల్దుర్తి పట్టణములో పునర్విక అనే పసికందుకు ఎస్ ఎం ఏ టైప్ –1 అనే వ్యాధి సోకడంతో డాక్టర్లకు చూపిస్తే ఈవ్యాధి అరుదుగా వస్తుంది దీనికి ఇంజెక్షన్ వేయాలి అంటే దాదాపుగా పదహారు కోట్లు ఖర్చు అవుతుంది అని చెప్పడంతో సొమ్మసిలిపోయిన ఆ కుటుంబం ఆర్థిక సాయం కోసం ఎదురు చూపులు చూసింది.నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో నిత్యం సేవా చేసే యువకులు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యములో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సాయం చేసిన 15వేల రూపాయలకు పైగా ఆర్థిక సాయం చేయనున్నారు అని త్వరలో వెల్దుర్తి లో పునర్విక కుటుంబాన్ని కలిసి ఆర్థిక సహాయం చేయనున్నారని దర్శన్ వల్లంకొండు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పి కొండయ్య, మొండెం రమేష్ , అంగడి విశ్వనాథ్ , గిరీష్ , దుర్గం నవీన్ కుమార్ రెడ్డి , చైతన్య , తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల డిమాండ్లపై రిలే దీక్షలు



**బాపట్ల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం బాపట్లలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి ఎలిజిబెత్ రేఖ మాట్లాడుతూ, అంగన్వాడీలకు రూ.26,000 కనీస వేతనం నిర్ణయించాలని, వేసవి సెలవుల జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు.సిఐటియు బాపట్ల జిల్లా కార్యదర్శి సి.హెచ్. మజుందార్ మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు పిల్లలు అంగన్వాడీల్లోనే చేరేలా జీవో జారీ చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేసి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల కన్వీనర్ శరత్, అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు శైలశ్రీ, హేమమాలిని, సీతామహాలక్ష్మి, హైమా, శ్రీలత, బేబీ రాణి, భారతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు నిరసన దీక్ష లో పాల్గొన్న అంగన్వాడి వర్కర్స్



**ఆత్మకూరు ఆర్ సి ఇంచార్జ్, ఫిబ్రవరి 24,ప్రజా జ్యోతి:** ఆత్మకూరు ఐసిడిసి కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన దీక్ష శిబిరంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు యూనియన్ సభ్యులు రెండోవ రోజు రిలే దీక్షలు చేపట్టారు. తమ పలు సమస్యలపై ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చిన స్పందించక పోవడంతో తాము దీక్షలు కొనసాగిస్తున్నామని అంగన్వాడి ఆత్మకూరు శాఖ నాయకురాలు రాధమ్మ తెలిపింది.అంగన్వాడీ కార్యకర్తలు నిన్న చేయగా రెండవ రోజు అంగన్వాడి వర్కర్స్ నిరసన దీక్షలో పాల్గొన్నారు.తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ప్రాజెక్ట కమిటీ అధ్యక్షురాలు కే రమణమ్మ, కార్యదర్శి పి రాధ, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు కే పద్మావతి, విజయలక్ష్మి, కే.లక్ష్మి హజరతమ్మ పాల్గొన్నారు.మంగళవారం జరిగిన దీక్షలో ఆత్మకూరు,ఏఎస్ పేట, సంగం, చేజర్ల మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## ప్రోత్సాహం తోనే సేవాభావం పెరుగుతుంది

– మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్రప్రసాద్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** ప్రోత్సాహం తోనే సేవాభావం పెరుగుతుందని మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్రప్రసాద్ అన్నారు. శివరాత్రి కార్యక్రమాన్నీ ప్రశాంతం గా పూర్తి చేసుకోవడం లో పోలీసులకు పూర్తిగా సహకరించిన నాగభూషణం కళాశాల యన్.సి. సి విద్యార్థుల కు కఆయన కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల యాజమాన్యం యన్.సి సి లో నియామకాల ని ప్రోత్సహిస్తూ సమాజశీ పట్ల బాధ్యతగా ఉండడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో బద్వేల్ రూరల్ సీఐ యన్. కృష్ణయ్య, బద్వేల్ రూరల్ ఎస్.ఐ.యం. రంగారావు, బద్వేల్ అర్బన్ ఎస్.ఐ. ఆర్.వి. కొండారెడ్డి, అట్లూరు ఎస్.ఐ,యం.నాగకీర్తన, బి.కోడూరు ఎస్.ఐ. సూర్యనారాయణ రెడ్డి, రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల పరిపాలానాధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వినోద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ బాల ఓబులేసు,ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ గంగరాజు, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ షాహిన, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.అశోక్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ దేవి,సి.ఓ.ఈ రామసుధ, సి.టి.ఓ రాధ పరమేశ్వరి, అధ్యాపకులు మధు, రఘురామ్ విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బలోపేతానికి కార్యాచరణ ప్రణాళిక -- బాపట్లలో భారీ సమావేశం



**బాపట్ల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. బాపట్ల పట్టణంలోని హోటల్ గౌతమి గ్రాండ్ లో బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తలు, మండల నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బాపట్ల జిల్లా జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వ సమన్వయకర్త పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో చురుకైన సభ్యత్వ నమోదు చేపట్టి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, యువత, మహిళలు, వివిధ వర్గాల ప్రజలను పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షించేందుకు నాయకులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. జనసేన పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను సభ్యత్వ నమోదు ద్వారా మరింత విస్తరించాలన్నారు.బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయిలో బాధ్యతలను కేటాయించి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. పార్టీ నాయకులు విన్నకోట సురేష్, తూర్పు సత్రం కమిటీ చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి తదితరులు మాట్లాడుతూ, ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజల మధ్య విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కారుమూరి, ఆంజనేష్ కుమార్, పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సభ్యత్వ నమోదు లక్ష్యాలపై చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

## చైను స్నాచింగ్ నిందితులను పట్టుకోవడంలో చొరవ చూపిన. పోలీసు వారిని అభినందించిన: డి.ఎస్.పి



**గోపవరం ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్):** మైదుకూరు ఉపవిభాగం పరిధి లోని బి.కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటన లో నిందితులను పట్టుకోవడంలో ప్రజ ల సహకారం విశేషంగా నిలిచింది. ముఖ్యంగా పాయలకుంట్ల గ్రామానికి చెందిన బాలయ్య అప్రమత్తతతో, అసాధారణ ధైర్యసాహసాలతో నిందితులను అడ్డుకొని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన చూపిన ధైర్యానికి స్థానిక ప్రజల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్ బాలయ్య గారిని ప్రత్యేకంగా అభినందించి, సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. సమాజంలో ఇటువంటి ధైర్యవంతుల చర్యలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని, నేర నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా, మల్లెంకొండ మరియు లంకమల్ల ప్రాంతాలలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలను పోలీస్ శాఖ సమర్థవంతంగా నిర్వహించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసినందుకు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఈ ఉత్సవాల సందర్భంగా మల్లెంకొండలో బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ రవితేజ విధులు నిర్వహించగా, లంకమల్లలో ఆట్లూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ సుబ్బరాయుడు విధులు నిర్వహించారు. వీరు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి విశేష కృషి చేశారు. వారి సేవలను గుర్తించి మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ అభినందించారు.మైదుకూరు సబ్ డివిజన్ పోలీస్ వారు ప్రజలకు ఎల్లప్పుడూ సేవలు అందిస్తూ, నేరాలను అరికట్టడంలో మరియు ప్రజల భద్రతను కాపాడడంలో కట్టుబడి ఉందని అలాగే. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద వ్యక్తుల గురించి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## చిన్నారి పునర్విక‌కు అండగా మేము సైతం అంటూ "అఖిల్" స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు

--రూ.30000 ఆర్థిక సాయం

-- అభినందించిన చైర్మన్ ఇనకోటి గంగాధర్



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన మంగలి సురేష్ కుమార్,పుష్పావతి దంపతుల కుమార్తె చిన్నారి పునర్విక స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే అరుదైన వ్యాధితో బాధపడటంతో పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో చిన్నారి పునర్విక ప్రాణాన్ని కాపాడడానికి ఎవరికి వారే పెద్ద ఎత్తున విరాళాలు సేకరిస్తున్నారు.అందులో భాగంగా పునర్వికకు వైద్య ఖర్చులు నిమిత్తం ప్రత్తిపాడు అఖిల్ స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో చలించిపోయి రూ.30000 అందించి విద్యార్థులు ఉదారత చాటుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారి పునర్విక ప్రాణాన్ని కాపాడడానికి మేము సైతం అంటూ ముందుకొచ్చి విరాళాలు ఇచ్చిన విద్యార్థులు,ఉపాధ్యాయులని చైర్మన్ ఇనకోటి గంగాధర్ అభినందించారు.

## గంజాయి కేసులో ఐదుగురు వ్యక్తుల అరెస్టు.

ఏడు కేజీలు గంజాయి స్వాధీనం .. రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**చింతూరు.ఫిబ్రవరి 24.ప్రజాజ్యోతి :** పోలవరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్పి బొడ్డు హేమంత్ పర్యవేక్షణలో చింతూరు ఇంచార్జ్ సిఐ కన్నప్ప రాజు ఎస్పై పి రమేష్ సిబ్బందితో మోటు జంక్షన్ వద్ద చేపట్టిన వెహికల్ చెకింగ్ చేస్తున్నట్లు ఎస్పై తెలిపారు. కొంతకాలంగా గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు చింతూరు పోలీస్ స్టేషన్ ఎదుట పగలు రాత్రి వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మోటు జంక్షన్ వద్ద మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండగా ఒరిస్సా రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి రెండు మోటార్ సైకిల్ పై తరలిస్తున్న (మూడు లక్షల 50 వేల రూపాయలు విలువ)ఏడు కేజీల గంజాయితోపాటు, రెండు రెండు ద్విచక్ర వాహనాలను, ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు చింతూరు ఎస్ఐ తెలిపారు. నిందితుల వివరాలను వెల్లడిస్తూ ఒరిస్సారాష్ట్రం మల్కనగిరి జిల్లా ఆరంగిగూడ గ్రామానికి చెందిన ఆరంగి లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా బొల్లారం గ్రామానికి చెందిన పత్రిబాల మురుగన్ రాజు, మత్తారి వినయ్ కుమార్, శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం గోకర్ణ పురం గ్రామానికి చెందిన పోలాకి సాయికుమార్, బడగం గ్రామానికి చెందిన రట్టి విష్ణు అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు,రంపచోడవరం కోర్టులో హాజరు పరిచ నున్నట్లు ఎస్ఐ తెలిపారు. వద్దనున్న సెల్ఫోన్లను, వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## భారత్--బల్గేరియా దేశాల పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యునిగా ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** 18వ లోక్‌సభ కాలానికి సంబంధించి భారత పార్లమెంట్‌లో బల్గేరియాతో పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ ఏర్పాటు చేయబడింది.రెండు దేశాల మధ్య పార్లమెంటరీ సంబంధాలను బలోపే తం చేయడం,పరస్పర అవగాహనను పెంపొం దించడం,ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించడం ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం.లోక్‌సభ స్పీకర్ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుని భారత్--బల్గేరియా దేశాల పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యునిగా నామినేట్ చేశారు.ఈ నియామకం ద్వారా భారత్ మరియు బల్గేరియా దేశాల మధ్య పార్లమెంటరీ స్థాయిలో సత్సంబంధాలు మరింత బలపడనున్నాయి.

## వైభవంగా రామేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ట ఉత్సవాలు





### జగన్నాధపురంలో ప్రారంభమైన ఉత్సవ పూజలు

**పోడూరు, ( ప్రజాజ్యోతి ), ఫిబ్రవరి– 24 :** పోడూరు మండలం జగన్నాధపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామేశ్వర స్వామి ఆలయ పున ప్రతిష్ట మహోత్సవాలు అత్యంత వైభవంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ విశ్వనాథ శివాచార్య, బ్రహ్మశ్రీ జగన్నాథ శివాచార్య, వేద పండితులచే ఉదయం విఘ్నేశ్వర పూజ, గోపూజ, భూమి పూజ, వేదిక యందు విగ్రహ ఏర్పాట్లు, యాగశాల ప్రవేశం, వేద పారాయణ సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణ, పున పూజ నిరాజనం మంత్రపుష్పములు, శాంతి పట్టణం తదితర పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. పూజాధి కార్యక్రమాల్లో బ్రహ్మశ్రీ దశిక లక్ష్మీనరసింహం, భారతీదేవి దంపతులు, దేవస్థానం చైర్మన్ దశిక రామమోహనరావు పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యుల యాజమాన్యంతో ప్రతిష్టా కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. జగన్నాధపురం,, కవిటం, పోడూరు మార్టేరు పండితవిల్లూరు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజాతి కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు, ట్రస్టీలు ర్యాలీ శారద, దొంగ దుర్గాభవాని, కూర్ల వెంకట సుభద్ర, సత్తి దేవి, కలిగినీడి నాగేంద్ర, గొడుగుపాటి ముత్యాలమ్మ, దిద్దే ముత్యాలరావు, అనిగొంది శ్రీనివాసరావు, పూజ్యం జగన్నాధ శర్మ, సీతారామ దేవస్థానం చైర్మన్ బొంతు శ్రీనివాసరావు, సత్తి వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారికి అండగా నిలిచిన విద్యార్థులు -- అఖిల్ స్కూల్ సేవాస్ఫూర్తికి ప్రశంసలు

**కాకినాడ జిల్లా ప్రత్తిపాడుమండలం ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు**



పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కు చెందిన చిన్నారి పునర్విక ప్రాణాంతక వ్యాధి స్పైనల్ మస్కులర్ ఆట్రోఫీతో తీవ్రంగా బాధపడుతోంది. ఈ వ్యాధికి చికిత్స చాలా ఖరీదైనది కావడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిలో, చిన్నారిని కాపాడాలనే మానవతా భావంతో పలువురు ముందుకు వస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రత్తిపాడు అఖిల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఉదార హృదయంతో స్పందించారు. చిన్నారి పునర్విక వైద్య ఖర్చులకు తోడ్పాటుగా విద్యార్థులు తమకు సాధ్యమైనంతగా సొమ్ము సేకరించి ?30,000/- విరాళంగా అందించారు. చిన్న వయసులోనే సహానుభూతి, సేవా తత్వం ప్రదర్శించిన ఈ విద్యార్థుల చర్య సమాజానికి గొప్ప సందేశాన్ని అందించింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ, "మన చిన్న సహాయం కూడా ఒక ప్రాణాన్ని కాపాడగలదు" అనే భావంతో ముందుకు వచ్చామని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మానవత్వం, పరస్పర సహకారం వంటి విలువలను అలవరచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ, విద్యార్థుల సేవాస్ఫూర్తి తనను ఎంతో ఆనందపరిచిందని పేర్కొన్నారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరగాలని, బాధలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఆయన తెలిపారు. విద్యార్థులు చూపిన ఉదారత భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి మార్గం సుగమం చేస్తుందని అభినందించారు.చిన్నారి పునర్విక చికిత్సకు ఇంకా భారీగా నిధులు అవసరమవుతున్న నేపథ్యంలో, సమాజంలోని దాతలు, సేవా సంస్థలు, ప్రజలు ముందుకు వచ్చి సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఒక చిన్నారి జీవితం కోసం ప్రతి రూపాయి అమూల్యమని, అందరూ కలిసి సహాయం చేస్తే చిన్నారి త్వరగా కోలుకునే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తమైంది.మానవత్వం, సేవాభావం, సహకారం అనే విలువలను ప్రతిబింబించిన అఖిల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఈ గొప్ప కార్యక్రమం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది.

## నంద్యాల జిల్లా లో "ఇరిగెల" కుటుంబానికి పెద్దపీట.

కీలక నిర్ణయాల దిశగా జనసేన పార్టీ అధిష్టానం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి.



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ :** జనసేన పార్టీ నంద్యాల జిల్లా లో ఆళ్లగడ్డ నియోజకవర్గాని కి చెందిన "ఇరిగెల" కుటుంబానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ అధిష్టానం అందుకు అనుగుణంగా చర్యలు ప్రారంభించినట్లు విశ్వసనీయ వర్గాలువెల్లడించాయి స్థానిక సంస్థలు, నంద్యాల జిల్లా "ఇరిగెల" కుటుంబానికిజనసేన పార్టీ ల్లో సరైన ప్రతినిధిత్వం కల్పించడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయాలనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతున్నది ఆశభావం వ్యక్తం చేశారు అలాగే నంద్యాల జిల్లాలో "ఇరిగెల" కుటుంబ రాజకీయంగా జిల్లాలో బలమైన కుటుంబం కావడంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గ మండలాల్లో జనసేన పార్టీ నాయకులతో సఖ్యతగా ఉండడంతో "ఇరిగెల" కుటుంబానికి పెద్దపీట వేయాలని నిర్ణయించుకున్న జనసేన పార్టీ అధిష్టానం,ఇటీవల జరిగిన కూటమి విజయంలో తమ వంతు పాత్ర పోషించిన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ జనసేన పార్టీ "ఇరిగెల" కుటుంబం నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టమైన సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది,కష్టపడి పని చేసే నాయకులందరూ పార్టీకి విలువైన వారిని గుర్తించి ముందుకు తీసుకెళ్లడం జనసేన పార్టీ ధ్యేయమని పేర్కొంటున్నారు ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా ఆర్లగడ్డ జనసేన పార్టీ నాయకులు "ఇరిగెల బ్రదర్స్" మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం తాళ్లూరి ని, ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ లో నంద్యాల జిల్లాలో ఇవ్వాల్సిన పదవులు ప్రాధాన్యత అవకాశాల పై చర్చించినట్లు తెలుస్తుంది విశ్వసనీయ వర్గాల తెలిపిన వివరాల ప్రకారం నంద్యాల జిల్లాలో "ఇరిగెల కుటుంబానికి" తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు కష్టపడి పని చేసే నాయకులు ఎప్పుడూ మరుగునపడకూడదనే అభిప్రాయం పార్టీ నాయకత్వంలో వ్యక్తమవుతున్నాయి మొత్తం గా చూస్తే నంద్యాల జిల్లా లో జనసేన పార్టీ కి "ఇరిగెల కుటుంబానికి"కి ప్రాధాన్యం మరింత దృఢపడే అవకాశం కనిపిస్తున్నట్లు తెలుస్తుంది.

## రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనబిడ్డలు డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి.

విద్య కొరకు చిన్నారులు12.కిలోమీటర్లు నడక.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 24. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. విజయనగరం జిల్లా. శృంగవరపుకోట మండలం. దారపర్తి పంచాయతీ పరిధి. రాయపాలెం.మునుపురాలు. చ ప్పని గడ్డ. ఇప్పమానువలస. పల్లపు దుదొంగాడ గ్రామాల 15.మంది గిరిజన బిడ్డలు దట్టమైన అడవులు మధ్యలో నుండి 12. కిలోమీటర్లు కాలినడకన నడిచి కాపు సోంపురం ప్రభుత్వ పాఠశాలకు రోజు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారని పూర్తిస్థాయి రహదారి సౌకర్యం లేక గిరిజన బిడ్డలు పలుఅవస్థలు పడుతూ కష్ట నష్టాలకు ఓరుస్తూ చదువులుసాగిస్తున్నామని చిన్నారులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు మెడలో వేసుకుని మేము చదువుకుంటాం.మాకు రహదారి సౌకర్యం కల్పించండి. మా బాధలను వినండి. మా చదువులకు ఆటంకం కలవకుండా ఆదుకొండంటూ కొండ కోనల మధ్య ఉన్న అరకొర రహదారి వద్ద చిన్నారులు చేతులెత్తి వచ్చిరాని మాటలతో డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ కి విజ్ఞప్తి చేస్తూ వాట్సాప్ వీడియో ద్వారా నినాదాలు చేశారు. 12.కిలోమీటర్లు నడిచి పాఠశాలకు వెళ్లాలంటే ఎంత కష్టమో ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి ప్రధాన ధాన రహదారి నుండి దార పరితి పంచాయతీ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించి స్థానిక ప్రజలను. చిన్నారులను ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. మా కష్టాలను పత్రికల ద్వారా చదివి చూసి డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తారని ఆశిస్తున్నాం. ఇట్లు మీ చిన్నారి బిడ్డలు.

# జీలుగుమిల్లిలో జగదాంబ అమ్మవారి వార్షికోత్సవాలు ఘన ప్రారంభం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





ఆలయ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు,
టీడీపీ మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి,
ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్
మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము

**(?జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన జీలుగుమిల్లిలో వెలసిన శ్రీ జగదాంబ అమ్మవారి 69వ వార్షికోత్సవ మహోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.గరగ నృత్యాలు, భక్తి కీర్తనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**అభివృద్ధికి నా వంతు కృషి: ఎమ్మెల్యే**
అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ఆలయం ఈ ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని కొనియాడారు.ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టీడీపీ మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ తో పాటు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, వార్షికోత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు. ఆరు రోజుల పాటు ఈ ఉత్సవాలు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కొనసాగుతాయని ఆలయ వర్గాలు

# జమ్మలబండ లో ఘనంగా జాతర మహోత్సవం.

5. మండలాల విలేకరులను ఆహ్వానించిన గోవిందరాజు...



**గుడిబండ, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 24: సత్య సాయి స్టాప్ రిపోర్టర్ :** గుడిబండ మండలంలోని జమ్మలబండ గ్రామ పంచాయతీ పరిధిలో జాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జమ్మల బండ గ్రామపంచాయతీ చెందిన జనసేన దినపత్రిక విలేఖరి గోవిందరాజు ప్రత్యేకంగా మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల విలేకరులను ఆహ్వానించారు. ఆహ్వానిత విలేకరులను గౌరవిస్తూ, గోవిందరాజు తన నివాసం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సమస్యలు, ప్రజా అవసరాలు, గ్రామ అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చాయి. ఐదు మండలాల విలేకరులు ఒకే వేదికపై కలవడం ద్వారా గ్రామస్థాయిలో జరుగు జాతరలకు మీడియా ప్రాధాన్యం మరింత పెరిగింది. గ్రామ ప్రజలు విలేకరుల సమక్షంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా, గోవిందరాజు వారిని సత్కరించి, స్థానిక పత్రికా రంగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తు చేశారు.

# నా హయాంలో రాగులపాడు కాలువ మంజూరు....

చంద్రబాబు రైతు బాంధవుడు...మీ సమస్యను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తాను- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్






**గుంతకల్లు ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** హంద్రీనీవా కాలువ నుండి కృష్ణా జలాలను మండ ల పరిధిలోని వివిధ గ్రామాల వ్యవసాయ భూములకి నీరు ఇచ్చే పనులుకు నిధులు కేటాయించాలని గుంతకల్లు మండలలోని రైతులు చేపట్టిన సామూహిక దీక్షల శిబిరాన్ని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్ సందర్శించి రైతులకు మద్దతు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా కొనసాగుతు న్న సమయంలో నియోజక వర్గం లో ఉన్న చెరువులకు చంద్రబాబు చొరవతో నీటితో నింపడం జరిగింది,రైతుల అనేక వినతి పత్రాల అభ్యర్థన మేరకు అనేక చెరువులకు శాశ్వతంగా నీరు అందించా లని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కీ, ఆనాటి నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమా కి అనేకసార్లు వినతి పత్రం అందించడం జరిగింది. 2017 సమయంలో చంద్రబా బు నియోజకవర్గ పర్యటన సందర్భంగా తన పుట్టినరోజు నాడు హామీతో రాగులుపాడు కాలువ ఆమోదింపచేసి అప్రూ వల్ కూడా మంజూరు చేయిం చడం జరిగింది. 2019 లో ప్రభుత్వం మారడం వలన జగన్ రెడ్డి అసమర్థ పాలనలో నిధులు కేటాయించక పోవడం తో భూ సేకరణ పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు. చంద్రబాబు రైతు బాంధవుడని 2014 నుంచి 19 సమయంలో బాబు చొరవతో ప్రతి చెరువు కు నీటిని అందించామని, మీ సమస్యలను ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు మరియు నీటిపారుదల శాఖ మంత్రివ ర్యులు రామానాయుడు దృష్టి కి తీసుకెళ్తానని,తెదేపా ప్రభు త్వం రైతుల అభివృద్ధిని కోరు కుంటుందని, మీ సమస్యను త్వరలోనే పరిష్కరించే విధం గా వినతి పత్రాల రూపంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రైతు సోదరులు, పలువురు తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలి

– మున్సిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24,( ప్రజా జ్యోతి) :** ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని లేని పక్షంలో తగిన చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి అన్నారు. బద్వేల్ మున్సిపాలిటీలోని ప్రగతి నగర్ ప్రాంతంలో నీటి సరఫరా సమయంలో పైపులు పగిలి, నీరు వృధా అవుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, విధి నిర్వహణలో అలసత్వం వహించినందుకు గాను వాటర్ సప్లై ఏఈ ఇంచార్జ్ ,?వార్డ్ ఆమెనిటీస్ సెక్రటరీ ,వాటర్ సూపర్ వైజర్, వాటర్ బాయ్,??నలుగురికి ఒక రోజు జీతం కట్ చేస్తూ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అందాల్సిన తాగునీరు ఇలా రోడ్ల పాలు కావడం ఏమాత్రం సహించరానిదని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపల్ యంత్రాంగం తీసుకునే చర్యలతో పాటు, ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి తాగునీరు వృధా కాకుండా సహకరించాలని,నీటిని పొదుపు చేసి – బద్వేల్ నగరాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు.

# దర్భగూడెంలో ముగిసిన శ్రీ భూలక్ష్మి అమ్మవారి 51వ వార్షికోత్సవాలు





**(?జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి) :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి అమ్మవారి 51వ వార్షికోత్సవ వేడుకలు ఐదు రోజుల పాటు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ముగింపు వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కోనేటి హనుమంతరావు మాట్లాడుతూ, ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

**వైభవంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు:**
ఉత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాలతో పాటు ఐదు రోజుల పాటు ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**అభివృద్ధికి నిరంతర కృషి:** దర్భగూడెం మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ఈ ఆలయం ఒక ప్రతీక అని హనుమంతరావు పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి, భక్తులకు అవసరమైన మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కమిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం ఉషారాణి, నాయకులు కోనేటి సత్యనారాయణ, కొల్లూరు రాంబాబు, కేతిరెడ్డి రాఘవరెడ్డి, కొప్పుల చౌదరి రెడ్డి, పర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శిల్పారెడ్డి వెంకటరెడ్డి, సున్నం సురేష్, రాజీవ్, చిన్ని, పుల్లారెడ్డి, ప్రసాద్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేసిన కానిస్టేబుళ్ల కు సన్మానం





**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి) :** మహాశివరాత్రి ఉత్సవాలలో మల్లెంకొండ, లంకమల్ల క్షేత్రాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేసిన బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ రవితేజ, అట్లూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ సుబ్బరాయుడు లను మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాల సందర్భం గా పోలీస్ శాఖ సమర్థవంతంగా నిర్వహించి,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసిందని,భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.మైదుకూరు సబ్ డివిజన్ పోలీస్ వారు ప్రజలకు ఎల్లప్పుడూ సేవలు అందిస్తూ, నేరాలను అరికట్టడంలో మరియు ప్రజల భద్రతను కాపాడడంలో ముందు ఉంటామన్నారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద వ్యక్తుల గురించి సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య, యస్.ఐ రంగారావు, అట్లూరు యస్.ఐ నాగ కీర్తన పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో ప్రజల సహకారం చాలా ముఖ్యం

– మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి):** నేర నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యం అని మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మైదుకూరు ఉపవిభాగం పరిధిలోని బి.కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలో నిందితులను పట్టుకోవడంలో ప్రజల సహకారం విశేషంగా నిలిచిందని,ముఖ్యంగా పాయలకుంట్ల గ్రామానికి చెందిన బాలయ్య అప్రమత్తతతో, అసాధారణ ధైర్యసాహసాలతో నిందితులను అడ్డుకొని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారన్నారు. సమాజంలో ఇటువంటి ధైర్యవంతుల చర్యలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని, నేర నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ బాలయ్య ని ప్రత్యేకంగా అభినందించి, సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య, బి కోడూరు ఎస్సై సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లో సరుకులను సక్రమంగా అందించాలి - తహసిల్దార్ బాలకిషన్.



**కంబదూరు ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్. :** కంబదూరు మండల తహసీల్దార్ కార్యాలయం నం దు మంగళవారం డీలర్ల సమా వేశాన్ని తహసీల్దార్ బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది..ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చౌక దుకాణాల వద్ద ధరల పట్టిక తెలియజేసే బోర్డును ఉంచాలని ఆయన డీలర్లను ఆదేశిస్తూ,హెచ్చరించడం జరిగింది.దివ్యాంగులకు ప్రతి నెల 25వ తేది నుండి నెల చివరి దాకా పంపిణీ చేయాలన్నారు.అదే విధంగా సకలాంగులైన లబ్ధిదారులకు 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం సాయంకాలం సమయాల్లో అందుబాటులో ఉండి సరుకులను సక్రమంగా అందజేయాలని తెలిపారు.ఏ ఒక్క లబ్ధిదారుడు సరుకులు సక్రమంగా పంపిణీ చేయలేదన్న పిర్యాదులు రాకూడదని ఆయన డీలర్లను ఈ సందర్భంగా హెచ్చరించారు.మరియు బియ్యం వేసే మిషన్ స్కేల్, తుకాల్లలో మోసం చేయవద్దని తహశీల్దార్ బాలకిషన్ ఈ సందర్భంగా వివరించారు.ఈ సమావేశంలో సిఎస్డిటి రాజశేఖర్,డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రఫీ,ఉపాధ్యక్షుడు మారుతి,మండల డీలర్లు పాల్గొన్నారు.

## తెదేపా కుటుంబ సభ్యులను పరామర్శించిన తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేంద్ర గౌడ్



**గుంతకల్లు ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**: తెదేపా సీనియర్ నేత కుల్లాయప్ప కుమార్తె డయాలసిస్ సమస్య కారణంగా పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నరన్నా సమాచారం తెలుసుకున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ హాస్పిటల్ కి చేరుకుని ప్రస్తుత ఆరోగ్య సమస్యలు గురించి డాక్టర్ ని అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పలువురు తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న గుమ్మనూరు ఈశ్వర్



**గుంతకల్లు ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** నియోజకవర్గం నందు ప్రసిద్ధి చెందిన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ శ్రీ గుమ్మనూరు ఈశ్వర్.

## 2026-27 సంవత్సరానికి అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ నిశాంత్ కుమార్ గారిచే అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ



**మదనపల్లి, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి** : 2026-27 సంవత్సరానికి గాను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ నిశాంత్ కుమార్ గారిచే అక్రిడిటేషన్ కార్డులను డి ఎం ఎ సి కమిటీ సభ్యులకు మంగళవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా అందజేశారు.జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మొదటి సమావేశంలో ఆమోదం పొందిన 267 మంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడం జరిగింది.అక్రిడిటేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న మిగిలిన పాత్రికేయులకు కూడా వారి అర్హత మేరకు తదుపరి సమావేశం లో మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.

## దేవుడు కొండ ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి అభినందనీయం



**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** మండల కేంద్రమైన ప్రత్తిపాడు దేవుడు కొండపై వెలసిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం టీడీపీ నాయకులు, సి.బి.ఎన్. ఆర్మీ నియోజకవర్గ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, యర్రాబత్తుల గోవిందు నాయుడు తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ పురాతనమైన ఈ ఆలయ ఆధునీకరణకు స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రత్యేక చొరవ చూపుతున్నారని, కూటమి ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు సమకూరుస్తున్నారని తెలిపారు.ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఎమ్మెల్యే తరపున కమిటీకి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్.ఆర్.వి. కింగ్ బాబు రాజు, ధర్నాల కోటశ్రీను, పత్రి రమణ, సీంద్రీపు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వారి ఔదార్యం

### రాయచోటి నియోజక వర్గం ప్రజల సౌకర్యార్థం రెండు అన్నా క్యాంటీన్ ల ద్వారా ఉచిత భోజన సౌకర్యం

### ఎంతో మంది పేదల ఆకలి తీరుస్తున్న ఉచిత భోజన సౌకర్యం

**రాయచోటి, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి** : ఎంతో మంది పేద ప్రజల ఆకలిని తీర్చేందుకు రాయచోటి పట్టణ పరిధిలో 2 అన్న క్యాంటీన్ల ద్వారా ఉచిత భోజన సౌకర్యంను కల్పిస్తున్న మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ మరియు నవజ్యోతి ఐక్య డెవలపర్స్ వారి సౌజన్యంతో అందిస్తున్న ఉచిత భోజన సౌకర్యం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా రాయచోటి పట్టణంలో నిర్వహిస్తున్న రెండు అన్నా క్యాంటీన్ల ద్వారా ఉచిత భోజన సౌకర్యం కొరకు మంగళవారం రాయచోటి పట్టణంలో గల రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి క్యాంపు కార్యాలయంలోమండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ మరియు నవజ్యోతి ఐక్య డెవలపర్స్ వారి సౌజన్యంతో అన్న క్యాంటీన్ల నిర్వహణకు ఐదు(05) లక్షల రూపాయలను అందజేశారు.తెలుగుదేశం పార్టీ ప్రతి అన్న క్యాంటీన్ లో పేదల ఆకలి తీర్చేందుకు ?5 లతో అందిస్తున్న భోజన సౌకర్యము ద్వారా ఎంతోమంది పేదల కడుపు నిండుతోంది.అన్నా క్యాంటీన్ లలో ఐదు రూపాయలు కూడా చెల్లించకుండా పేదవారి ఆకలిని తీర్చేందుకు రాయచోటి పట్టణంలో మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అన్నా క్యాంటీన్ల నిర్వాహకులకు ప్రతినెల మొత్తాన్ని మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అందిస్తూ వారి ఔదార్యాన్ని చాటుకొనుచున్నారు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



# రెండవ రోజు కొనసాగిన అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

### పెరిగిన ధరలకు కుటుంబ పోషణకు జీతం 26000చేయాలి

**లక్కిరెడ్డిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 24** : లక్కిరెడ్డిపల్లి మండలంలో రాష్ట్ర అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మూడు రోజుల దీక్షలో భాగంగా మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, మరియు సహాయకురాళ్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు జాల సుకుమారి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన మేరకు గ్రాటిట్యూడ్ ఇవ్వాలని అన్నారు కుటుంబ పోషణకు, ధరల పెరుగుదలకు అనుగుణంగా, జీతం టీచర్లకు26,000 చేయాలని, సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు కార్మికులకు కనీస సౌకర్యం కల్పించాలని అన్నారు అర్హత కలిగిన ఆయాలను టీచర్లుగా నియమించాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మా గోడును విని సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాలలోని అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడిల ప్రధాన కార్యదర్శి ఓబుళమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభావతి,, రుక్మిణి,శిరీష, శైలజ చిట్టెమ్మ, గంగమ్మ, లక్ష్మిదేవి, నాగవేణి,భాగ్యమ్మ తదితర అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ పాల్గొన్నారు.



## పట్టుబడిన ఆంధ్ర, కర్ణాటక అక్రమ మద్యం ను నశింపజేసిన ప్రొ హిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిశీటెశీడేశీట్ రేవతి సుబ్రహ్మణ్యం





**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి)** : కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని కంబదూరు మండలంలో డిప్యూటీ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ ఉత్తర్వులు మేరకు ఈ రోజు 24.02.2026 న ఉదయము 11:30 గంట రేవతి సుబ్రమణ్యం అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్, సమక్షంలో ఎక్సైజ్ నేరములో మొత్తం 20 కేసులలోని పట్టుబడిన కర్నాటక మద్యం 61.29 లీటర్ల ప్రాపర్టీ మరియు 09 కేసులలోని పట్టుబడిన ఆంధ్ర లిక్కర్ 14.94 లీటర్ల ప్రాపర్టీ కంబదూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని కంబదూర్ నుండి కొత్తపల్లి కి పోవు బస్సు రోడ్ నందుగల బ్రిడ్జ్ వద్ద తారు రోడ్ పైన మద్యం అంతయు బోలెరో సహాయం తో నశింప చేయడమైనది. తరువాత అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, కంబదూర్ స్టేషన్ ను సంధర్శించి కోర్ట్ లో గల పెండింగ్ కేసులను మరియు కంప్లీట్ చేయవలెనని మరియు లోక్ అదాలత్ లో సాధ్యమైనంత కొర్టులో దాఖలు చేయాలని. కంబదూర్ స్టేషన్ లో సిబ్బందికి సలహాలు మరియు సూచనలు చేశారు.

## ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని మర్యాదపూర్వకంగా కలిసిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**( పోలవరం ప్రతినిధి / ప్రజాజ్యోతి)**

?ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడిని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాప్ ) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో త్వరలో జరగనున్న 'ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్' ఏర్పాట్ల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ, స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ధన్యవాదాలు తెలియజేయడంతో పాటు క్రీడల నిర్వహణపై ఆయనతో కాసేపు ముచ్చటించినట్లు పేర్కొన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు వెల్లడించిన వివరాల ప్రకారం ఈ క్రీడా సంబరాలు అత్యంత వైభవంగా జరగనున్నాయిసభాపతి అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఈ క్రీడా ఉత్సవం ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 156 మంది శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు మరియు రాష్ట్ర మంత్రులు ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితర ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరచనున్నారు.రాష్ట్ర ప్రజాప్రతినిధుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించేందుకు, క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ స్పోర్ట్స్ మీట్ ఒక వేదికగా నిలవనుంది.

## కబ్జా గురువుతున్న రామాపురం సంత ప్రభుత్వ స్థలం



**రామాపురం ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి** : అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం గెస్ట్ హౌస్ లక్కిరెడ్డిపల్లి రోడ్డు నందు గల పశువుల సంత స్థలము నందు ప్రభుత్వ భూమిని కబ్జాకుగురి అయినందువల్ల రామాపురం తాహసిల్దార్ వెంకటేశ్వర్లు ఆ స్థలం గవర్నమెంట్ భూమి అని బోర్డు నాటి ఈ స్థలం గవర్నమెంట్ ది కాబట్టి ఎవరు ఈ స్థలాన్ని ఆక్రమించడానికి వీలు లేదు.ఒకవేళ ఎవరైనా ఆక్రమించిన ఎడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడునని రామాపురం తాహాసిల్దార్ వారు హెచ్చరిక లు జారీ చేయడం జరిగినది.



# ఆ సంఘటన నన్ను ఎంతగానో గాయపరిచింది..

తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస విజయాలతో దూసుకుపోతుంది యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. బ్లాక్ బస్టర్ హిట్ 'కార్తికేయ-2' షూటింగ్ సమయంలో జరిగిన ఒక సంఘటన తనను ఎంతగా కలచివేసిందో ఆమె వివరించారు. 'కార్తికేయ-2' షూటింగ్ సమయంలో సెట్స్‌లో ఒక మేకపిల్ల ఉండేదని, దానితో తాను ఎంతో ఇష్టంగా ఆడుకునేదాన్ని అని అనుపమ తెలిపారు. "ఆ మేకపిల్లతో గడపడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చేది. అయితే ఒకరోజు షూటింగ్ గ్యాప్‌లో మాకు మటన్ బిర్యానీ వడ్డించారు. నేను తింటున్న సమయంలో నా అసిస్టెంట్ నా దగ్గరకు వచ్చి నవ్వుతూ.. 'మేడం, మీరు ఇప్పుడు తింటున్నది మీరు ఇందాక ఆడుకున్న మేకపిల్లనే' అని చెప్పాడు" అంటూ ఆనాటి చేదు జ్ఞాపకాన్ని గుర్తు చేసుకున్నారు. అసిస్టెంట్ చెప్పిన మాట వినగానే తాను ఒక్కసారిగా షాక్‌కు గురయ్యానని, వెంటనే వాంతులు చేసుకున్నానని అనుపమ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘటన తనను ఎంతగా గాయపరిచిందంటే.. అప్పటి నుంచి తాను మటన్ ముట్టుకోవడమే మానేశానని తెలిపారు. దాదాపు కార్తికేయ-2 సమయం నుంచి ఇప్పటి వరకు మటన్ జోలికి వెళ్ళలేదని, అయితే ఇటీవల కాలంలోనే మళ్ళీ నెమ్మదిగా తినడం ప్రారంభించానని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న వారంతా.. మూగజీవాల పట్ల ఆమెకు ఉన్న ప్రేమే ఆమెను అన్ని ఏళ్లపాటు మటన్‌కు దూరంగా ఉంచిందని, అనుపమ సున్నిత మనస్తత్వాన్ని మెచ్చుకుంటున్నారు. ఇక అనుపమ సినిమాల విషయానికొస్తే.. ఇటీవల 'లాక్‌డౌన్' సినిమాతో అలరించిన అనుపమ, ప్రస్తుతం 'క్రేజీ కళ్యాణం' అనే సినిమాలో నటిస్తున్నారు.



## అత్యంత తక్కువ టికెట్ ధరకు హే బల్‌వంత్

కొన్ని సంవత్సరాల వెనక్కి వెళ్లినట్లయితే తెలుగు సినిమా పరిశ్రమలో టికెట్ ధరలు కాస్త తక్కువగా ఉండేవి. అలాగే ఓటీటీల వెసులుబాటు కూడా లేదు.దానితో పెద్ద ఎత్తున ఫ్యామిలీ ఆడియన్స్, యూత్, కామన్ ప్రేక్షకులు కూడా సినిమాను థియేటర్కు వెళ్లి చూసేవారు. దానితో కాస్త మంచి సినిమాలకు సూపర్ వసూళ్లు దక్కడం, యావరేజ్ సినిమాలు కూడా బ్రేక్ ఈవెన్ ను కంప్లీట్ చేసుకునేవి. కానీ కొన్ని సంవత్సరాలుగా స్టార్ హీరోల సినిమాలకు టికెట్ ధరలను భారీగా పెంచుతున్నారు. అలాగే కొంచెం క్రేజ్ ఉన్న సినిమాల టికెట్ ధరలను కూడా అలాగే పెంచేస్తున్నారు. ఇక సినిమా విడుదల అయ్యి నెల తిరగకుండానే ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. దానితో చాలామంది ప్రేక్షకులు అంత డబ్బు పోసి సినిమాను థియేటర్కు వెళ్లి చూడాలా? నెల రోజుల్లోనే ఇంట్లో అంతా కలిసి చూడొచ్చు అనే అభిప్రాయానికి వచ్చేసారు. దానితో స్టార్ హీరోల సినిమాలకు బ్లాక్బస్టర్ టాక్ వచ్చిన సందర్భంలో, మరికొన్ని సినిమాలకు మాత్రమే పెద్ద ఎత్తున కలెక్షన్లు వస్తున్నాయి. చాలా చిత్రాలు బ్రేక్ ఈవెన్ కావడం కష్టంగా మారింది. దానితో చిన్న సినిమాల నిర్మాతలు కొత్త స్ట్రాటజీతో ముందుకు వస్తున్నారు. తమ సినిమాను అత్యంత తక్కువ టికెట్ ధరకు చూడండి అని ఆఫర్లు ఇస్తున్నారు. తాజాగా ఇదే ఫార్ములాను సుహాస్, శివానీ నాగారం జంటగా గోపి అచ్చర దర్శకత్వంలో రూపొందిన హే బల్‌వంత్ మూవీ యూనిట్ కూడా ఫాలో అయ్యింది. తాజాగా ఈ మూవీ బృందం వారు 99 రూపాయలకే రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ స్క్రీన్లలో ఈ సినిమాను ప్రదర్శిస్తున్నట్లు, తక్కువ టికెట్ ధరకు ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేయండి అని ఆఫర్ను ఇచ్చారు. మరి ఈ ఆఫర్ సినిమా వసూళ్లపై ఏ స్థాయి ప్రభావాన్ని చూపిస్తుందో చూడాలి.



# ఆ సమయంలో మళ్ళీ ఎవరినైనా నమ్ముతానని అనుకోలేదు..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశారు. గత కొద్ది కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఆమె 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.ఈ మూవీ పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో.. తాజాగా, ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె తన వ్యక్తిగత జీవితం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా నాగచైతన్యతో విడాకుల తర్వాత తన పరిస్థితి ఎలా ఉండేదో, రాజ్ నిడిమోరు పరిచయం తనను ఎలా మార్చిందో ఆమె వివరించారు. "నేను విడాకులు తీసుకున్న సమయంలో చాలా కుంగిపోయాను. నా చుట్టూ ఒక గోడ కట్టుకుని ఎవరినీ రానివ్వలేదు. మళ్ళీ ఎవరినైనా నమ్ముతానని లేదా వేరొకరిపై ఆధారపడతానని అస్సలు ఊహించలేదు. కానీ, రాజ్ అందించిన ప్రేమను, స్నేహాన్ని స్వీకరించే మనస్తత్వం నాకు ఉండటం నా అదృష్టం. రాజ్ లాంటి వ్యక్తి నా జీవితంలో ఉండటం వల్ల నేను ఇప్పుడు ఒక మంచి మనిషిగా మారాను" అని సమంత ఎమోషనల్ అయ్యారు. తనలో వచ్చిన ఈ సానుకూల మార్పును అందరూ గమనిస్తున్నారని, తన పాత స్నేహితురాలు కూడా ఈ విషయాన్ని నేరుగా చెప్పారని సమంత పేర్కొన్నారు. విడిపోయిన ప్రారంభ రోజుల్లో చాలా లో-ఫేజ్‌లో ఉన్న తనకు, రాజ్‌తో ఏర్పడిన స్నేహం జీవితం పట్ల ఉన్న నమ్మకాన్ని మార్చేసిందని ఆమె వెల్లడించారు. 2021లో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' సెట్స్‌లో వీరిద్దరికీ పరిచయం ఏర్పడగా, అది కాలక్రమేణా బలపడి గతేడాది వివాహ బంధానికి దారితీసింది. పెళ్లి చేసుకుని వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ జంట తమ పర్సనల్ లైఫ్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.



# అన్నం పెట్టే ఇండస్ట్రీని గౌరవించండి

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగి, ప్రస్తుతం బాలీవుడ్‌లోనూ బిజీగా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని నటుల బాధ్యతలపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.ఒక నటిగా తన వృత్తి పట్ల తనకు ఎంత గౌరవం ఉందో చెబుతూ, భాష తెలియకుండా నటించే వారిపై ఆమె పరోక్షంగా చురకలు వేశారు. చాలామంది నటీనటులు ఇతర భాషల్లో నటించేటప్పుడు డైలాగులకు బదులుగా కేవలం అంకెలు (1, 2, 3) లేదా 'అఆ' లు చెబుతూ మేనేజ్ చేస్తుంటారు. దీనిపై రకుల్ స్పందిస్తూ.. "నేను స్వతహాగా మోసగత్తెను కాదు. సెట్స్‌లో 1, 2, 3 లేదా అ ఆ అని చెప్పి నా లైన్లను నేను పూర్తి చేయలేను. ఒక పరిశ్రమ మనకు అన్నం పెడుతున్నప్పుడు మనం దాన్ని గౌరవించాలి. మనకు ఇంత ప్రేమను ఇస్తున్నప్పుడు.. కనీసం ఆ భాషను నేర్చుకోవడం మనం చేయాల్సిన కనీస బాధ్యత" అని ఆమె స్పష్టం చేశారు. తనకు ఎలాంటి పాత్రలు చేయాలని ఉందనే విషయంపై రకుల్ మాట్లాడుతూ.. "ఒక నటిగా నాకు విభిన్నమైన, ముఖ్యంగా నెగటివ్ రోల్స్ చేయడమంటే చాలా ఇష్టం. అది చాలా ఆకర్షణీయంగా అనిపిస్తుంది. అయితే ఇందులో ఒక సమస్య ఉంది. మీరు ఒకసారి నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపిస్తే, మేకర్స్ మిమ్మల్ని మళ్ళీ 'గర్ల్ నెక్స్ట్ డోర్' (పక్కింటి అమ్మాయి) పాత్రల్లో చూడటానికి ఇష్టపడరు" అని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నటిగా పరిపూర్ణత కోసం తాను పడే తపనను వివరించిన రకుల్, భాష ఏదైనా సరే అందులో లీనమై నటించడమే తన విజయ రహస్యమని చెప్పుకొచ్చారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,